శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ ను వెంటనే అరెస్టు చేయాలి..
➤ మిగతా 4వ పేజిలో..

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు
➤ మిగతా 3వ పేజిలో..

సూర్యాపేట | గురువారం | 29-08-24 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 186 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# ఆక్రమణల కూల్చివేతలపై
# వెనక్కి తగ్గేది లేదు

- చెరువుల పరిరక్షణ తమ తొలి ప్రాధాన్యం
- జన్వాడా లీజుకు తీసుకున్నామని అప్పుడు ఎందుకు చెప్పలేదు
- పదేళ్లు మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు అనుమతులు తెలియవా..?
- నా కుటుంబ కబ్జాలు ఉంటే నిర్ధయంగా తెలియచేయండి
- నాలాలను కబ్జా చేసిన నేతలను కెసిఆర్ సస్పెండ్ చేయాలి
- హరీష్ రావు ముందుకు వస్తే చెరువుల పరిరక్షణ కమిటీ వేస్తా
- మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్,ఆగస్ట్28( (( నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని పూర్తి స్పష్టత ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ' ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు' అని హెచ్చరించారు. 'హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచేనని అన్నారు. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు తెలియదా అన్నారు.. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదు. నిర్మాణాలకు అధికారులే అనుమతి ఇస్తారు.. సర్పంచ్‌లు కాదని పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆయనకు తెలియదా?నా కుటుంబం కబ్జా చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తా. విద్యా సంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోం అన్నారు. హైడ్రా కూల్చివేతలపై ఒత్తిళ్లు వస్తున్నాయి.. అయినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదని సీఎం వ్యాఖ్యానించారు.ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజ్రీవాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ – బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు. అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. 'నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు,

కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవడానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరియెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలకు సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# నేరుగా ఇంటికి చేరుకున్న కవిత

- తల్లిని ఆలింగనం చేసుకుని కన్నీటి పర్యంతం
- ఓదార్చిన బంధువులు.. సన్నిహితులు
- అన్న కెటిఆర్‌కు రాఖీ కట్టిన కవిత
- ఫామ్‌హౌజ్‌లో తండ్రి కెసిఆర్‌ను కలవనున్న కవిత

హైదరాబాద్,ఆగస్ట్28((( నిజం చెపుతాం న్యూస్ )

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తీహార్ జైలు నుంచి విడుదలై హైదరాబాద్ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఇంటి వద్ద కవితకు దిష్టి తీసి అభిమానులు ఇంట్లోకి ఆహ్వానం పలికారు. ఇక బంధువులు, కుటుంబ సభ్యులు పూల వర్షం కురిపించి కవితకు ఘన స్వాగతం పలికారు. ఇంట్లోకి వెళ్లిన తర్వాత నేరుగా పూజ గదికి వెళ్లి దేవుళ్లకు దండం పెట్టుకున్నారు. కవితను కలిసిన వెంటనే తల్లి శోభ, ఇతర కుటుంబ సభ్యులు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. తల్లి శోభమ్మ పాదాలకు నమస్కరించి కవిత ఆశీర్వాదం తీసుకున్నారు. కూతురిని ఆప్యాయంగా హత్తుకున్నాక తల్లి శోభ కన్నీటి పర్యంతమయ్యారు. తల్లిని పట్టుకుని కవిత కూడా ఏడ్చారు. కుటుంబ సభ్యులు ఓదార్చారు. ఇక తన సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆమె రాఖీ కట్టారు. ఢిల్లీ నుంచి శంషాబాద్‌కు చేరుకున్న కవితకు గులాబీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా గులాబీ నేతలు, కార్యకర్తలు కవితపై పూలవర్షం కురిపించగా.. పార్టీ శ్రేణులకు కవిత అభివాదం చేశారు. పడికిలి బిగించి జై తెలంగాణ అంటూ నినదించారు. కార్యకర్తల జై తెలంగాణ నినాదాలతో ఎయిర్‌పోర్ట్ దద్దరిల్లింది. ఐదునెలల తర్వాత కవిత హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, భర్త అనిల్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు ఉన్నారు. కవిత ఎయిర్‌పోర్ట్ నుంచి ర్యాలీగా బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. గురువారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ చేరుకొని తండ్రి, కేసీఆర్‌ను కలుసుకోనున్నారు.

# కోల్‌కతా హత్యాచార ఘటన విచారకరం

**నాగరిక సమాజం ఇలాంటివి అంగీకరించదు**

**తొలిసారి స్పందిస్తూ తీవ్ర విచారం ప్రకటించిన రాష్ట్రపతి**



న్యూఢిల్లీ,ఆగస్ట్28(( నిజం చెపుతాం న్యూస్ )

కోల్‌కతాలో జరిగిన సంఘటనపై రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేస్తూ, మహిళలపై ఇలాంటి అఘాయిత్యా లను ఏ నాగరిక సమాజంలోనూ అనుమతించలేమని రాష్ట్రపతి అన్నారు. సమాజం కూడా నిజాయితీగా, న్యాయంగా ఉండేందుకు ఆత్మపరిశీలన చేసుకోవాలి. 2012లో ఢిల్లీ నిర్భయ కేసు మరువక ముందే.. దేశంలో లెక్కలేనన్ని అఘాయిత్యాలు జరుగుతుండటం బాధకరం అన్నారు. కోలకతా లో జరిగిన మరో అత్యంత దారుణమైన, హేయమైన చర్య అని రాష్ట్రపతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్యపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా స్పందించారు. తీవ్ర విచారం వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ఈ ఘటన ఎంతో వేదనకు గురిచేసిందని, విషయం తెలిసి భయపడ్డానని ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. భారతీయ కూతుళ్లపై ఇలాంటి ఆకృత్యాలను ఏ నాగరిక సమాజం సహించదన్నారు. ఇప్పటికైనా ఈ దుర్మార్గాలను ఆపాలని ఆమె పిలుపునిచ్చారు. కొందరు వ్యక్తులు స్త్రీలను తక్కువగా, తక్కువ శక్తిమంతులుగా, తక్కువ సామర్థ్యం ఉన్నవారుగా, తక్కువ తెలివిగలవారుగా చూస్తారు. కూతుళ్లు, అక్కాచె÷–లల్లెపై ఇలాంటి అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజం అనుమతించదు. ఇలాంటి అభిప్రాయాలు ఉన్నవారు స్త్రీలను ఒక వస్తువుగా చూస్తారు. భయం నుండి విముక్తి పొందేందుకు వచ్చే అడ్డంకులను తొలగించడం మన ఆడపిల్లల కర్తవ్యం అని రాష్ట్రపతి తెలిపారు. నిర్భయ తర్వాత గత 12 ఏళ్లలో జరిగిన లెక్కలేనన్ని అత్యాచారాలను సమాజం మరచిపోయిందని, ఈ సామూహిక స్మృతి సరికాదని ఆమె అన్నారు. చరిత్రను ఎదుర్కోవడానికి భయపడే సమాజాలు సామూహిక విస్మృతిని ఆశ్రయిస్తాయి. భారతదేశం చరిత్రను ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్రపతి. సమాజం కొన్ని కఠినమైన ప్రశ్నలు వేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కూతుళ్లు, అక్కాచె÷–లల్లెపై ఇలాంటి అఘాయిత్యాల నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# చెరువుల ఆక్రమణలపై శ్వేతపత్రం విడుదల


- ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో చూడాలి
- పాఠ్యాంశంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం
- రుణమాఫీ అందరికీ వర్తింప చేయాల్సిందే
- కవితకు బెయిల్‌పై రాజకీయ విమర్శలు సరికాదు
- సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్28( నిజం చెపుతాం న్యూస్ )

: హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో వాటి జాబితాను హైడ్రా విడుదల చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కూనంనేని కోరారు. ఆర్ఎస్ఎస్ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని కూనంనేని ప్రశంసించారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరాఅని కూనంనేని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత ఒక ఆడపిల్ల అని.. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు నిర్ధారిస్తా యని పేర్కొన్నారు. ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు అని కూనంనేని ప్రశ్నించారు. రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కేసీఆర్‌తో చూసుకోవాలని.. ఆమెపై రాజకీయం ఎందుకని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని కూనంనేని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా చేస్తే ముస్లింలు వ్యతిరేకించరని తెలిపారు.

# కేంద్ర కేబినేట్ నిర్ణయాలతో ఎపికి ఊరట

- ఇక రాష్ట్ర అభివృద్ధి పట్టాలకెక్కుతుంది
- అభివృద్ధి దిశగా పరుగెత్తగలమన్న భరోసా
- ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యే ఛాన్స్
- మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి,ఆగస్ట్28( నిజం చెపుతాం న్యూస్ ) పోలవరం ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్ల నిధులు, రాష్ట్రంలో 2 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఏపీకి సంబంధించిన రెండు అంశాలను కేంద్రం క్లియర్ చేసిందని, కేంద్రం చర్యలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశ కలుగుతోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలు ఒక నమ్మకం, భరోసా ఇస్తున్నాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,127 కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి లోగా పూర్తి చేసేందుకు షెడ్యూల్ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం కారణంగా పోలవరం ప్రాజెక్ట్‌కు చాలా ఇబ్బందులు వచ్చాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అలాగే ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ పెండింగ్‌లో పడిందని అన్నారు. 'ఇది మనకు గుడ్ డే.. ఇది గుడ్ బిగినింగ్' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నిరాశ, నిస్పృహలతో ఉన్న రాష్ట్రానికి ఇవాళ వచ్చిన సమాచారం ఊరట కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం రూ.12,157 కోట్లు ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ సిద్ధంగా ఉందని, 2 ఏళ్లలో ఈ నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించిందని పేర్కొన్నారు. 'పోలవరం నిర్మాణ పనులను తేదీల వారీగా ప్రస్తావిస్తూ ఈ నిధులు ఇస్తున్నారు. మొత్తం ప్రాజెక్ట్ 2026 లోగా ప్రాజెక్ట్ పూర్తయ్యేలా ఈ నిర్ణయం ఉంది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టుకు అంజయ్య భూమిపూజ చేశారు. వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్లు వల్ల ప్రాజెక్టు ఆరంభం ఆలస్యం అయింది.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గజం సత్యం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28, (నిజంచెపుతాం) :సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన గజం నరసింహ్మా, మాధవి,దంపతుల కుమారుడు శరత్ చంద్ర,స్వాతి దంపతుల వివాహం,ఎస్వీఎల్ ఫంక్షన్ హాల్ జరిగింది.ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గజం సత్యం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి సాంబయ్య,గంజి వెంకటేశం,పగిడిమర్రి బావనర్సి,గజం రమేష్, బడుగు శీను,జెల్లా మార్కొండయ్య,గజం ఉమాశంకర్,బాతరాజు లక్ష్మణ్,గజం బుచ్చిరాములు, దోర్నాల విశ్వేశ్వర్,గూడ పవన్,గజం యాదగిరి,కర్నాటి నరసింహ్మా,తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెపుతాం)

మదర్ సర్వీస్ సొసైటీ విజయవాడ ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా జయంతి సందర్భంగా ఘనమైన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మిర్యాలగూడకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ మూసా అలీ ఖాన్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మదర్ తెరిస్సా జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి.

మల్లాది ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్ సర్వీస్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో, మనం ఫౌండేషన్ అధినేత %ఖ%. చక్రవర్తి డాక్టర్ మూసా అలీఖాన్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులతో పాటు, వివిధ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యమవుతున్న సొసైటీ నిర్వాహకులను సత్కరించి, అభినందన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూసా అలీఖాన్ మాట్లాడుతూ, “విజయవాడలో జరిగిన ఈ ఘనమైన సేవా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఏ సేవా కార్యక్రమం జరిగినా, ముందుండి పాల్గొంటాను” అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆహ్వానించిన నిర్వాహకులకు, సేవా కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం, కళా సంస్థలకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సినిమా జర్నలిస్టులకు, సినీ కళాకారులకు, గాయనీ గాయకులు, సంగీత దర్శకులకు, యూట్యూబ్ ఛానెల్స్ వారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ్మ ముదిరాజ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28, (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం రాష్ట్రంలో విష జ్వరాలు తీవ్రస్థాయిలో విభింబిస్తున్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల నరసింహ్మ ముదిరాజ్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని,బయటి ఆహారం తీసుకోకూడదని తెలియజేశారు. గర్భిణీలు,చిన్నపిల్లలు,వృద్ధులు,అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు .జ్వరం, ఇతర ఇబ్బందులు వచ్చినట్లయితే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్




రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చిలువేరు వేంకటేష్,కౌసల్య దంపతుల కుమార్తె సాయిప్రియ,వివాహం హైదరాబాదులో జరిగింది.ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ హాజరై వధూహారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాచకొండ రవి, తదితరులు.పాల్గొన్నారు.

# ఘనంగా మోహన్ నాయక్ జన్మదిన వేడుకలు



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వెంకం భావితండా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ నాయక్,తో కేక్ కట్ చేయించి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బాలు నాయక్,రమేష్ నాయక్,మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన (టిజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 28(నిజం చెపుతాం)

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజు మోటకొండూరు మండలానికి చెందిన సాక్షి పత్రికా విలేకరు లోడే చంద్రశేఖర్ గారి సోదరుడు లోడే మధు-భవ్య శ్రీ వివాహ మహోత్సవ వేడుకలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా,మహిళ ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డి,టిజేయు మోటకొండూరు మండల అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్,మోటకొండూరు మండల జర్నలిస్టులు లోడె చంద్రశేఖర్,చామల మల్లారెడ్డి,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

## జనగాం గ్రామంలో బోనాల పండుగ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి,వట్టికోటి శేఖర్,కి ఆహ్వానం



రిపోర్టర్ కృష్ణ,మునుగోడు ప్రతినిధి,మునుగోడు ప్రతినిధి,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో తేదీ,29-08-2024,బేస్తవారం రోజున జరగబోయే ముత్యాలమ్మ బోనాల జాతరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,వట్టికోటి శేఖర్, ను గ్రామ యువకులు,గురుమిద్ద లింగస్వామి,జక్కలి మల్లేష్ యాదవ్,బైకని రసూల్ కృష్ణ యాదవ్,బెల్లంకొండ సాయి,ఐతరాజు అబ్దుల్,ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ లు పట్టివేత...కేసు నమోదు



రాజాపేట,ఆగస్టు28(నిజంచెపుతాం) అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉపేందర్ యాదవ్ తెలిపారు.మండలంలోని బేగంపేట వాగు నుండి ఇసుక తరలిస్తున్నరని సమాచారంతో మూడు ట్రాక్టర్లను మంగళవారం రాత్రి 11 గంటలకు ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లి పట్టుకొని విచారించారు .తరలింపులకు ఎటువంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేసే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## సమాజ సేవలో ,బీసీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న మారం శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెపుతాం)

మారాం శ్రీనివాస్ గారు, బీసీ సంఘం జేఏసీ జిల్లా కన్వీనర్ గా ప్రముఖ సామాజిక వేత్తగా మరియు సంఘసంస్కర్తగా విస్తృతంగా సేవలందిస్తున్నటువంటి మహనీయుడు. పేదలకు ఆపన్న హస్తంగా నేతన్నల పాలిట ఆశాజ్యోతి గా వారి జీవితాలలో మార్పు తేవడంలో ప్రధాన పాత్ర పోషించారు. వివిధ రకాల సామాజిక కార్యక్రమాల్లో అనేకమంది పేదల అభ్యున్నతికి ఎల్లప్పుడు కృషి చేస్తూ, అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఉద్యోగం చేసుకుంటూ విద్యుత్ వినియోగదారులకు సేవలు అందిస్తూ వారి సంస్థ ఉద్యోగులకు కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చిన నేనున్నాను అంటూ కొద్దిపాటి సమయంలో బీసీల కోసం పోరాటం చేస్తారు ఈ సందర్భంగా, మారం శ్రీనివాస్ గారి పుట్టినరోజున, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము. సమాజం పట్ల ఆయన చూపించిన నిస్వార్థ సేవలు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆశిస్తూ, ఆయనకు ఇవే మా శుభాకాంక్షలు. నిజం న్యూస్ రిపోర్టర్ మిర్యాలగూడ ప్రతినిధి చెరిపల్లి సుధాకర్.

## పాముకుంట ఉన్నత పాఠశాల లో ఉచితంగా ప్లేట్లు,గ్లాసుల పంపిణీ



రాజాపేట, ఆగస్టు 28 (నిజంచెపుతాం)

రాజాపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భువనగిరి పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు (ఎన్.ఆర్. ఐ.) జిల్లెల వెంకట రెడ్డి, డొగిపర్తి శ్రీహరిలు బుధవారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరికీ సుమారుగా 200 ప్లేట్లు, గ్లాసులు పంపినీ చేసారు. ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేశ్ మాట్లాడుతూ ప్రవాస భారతీయులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రుడు బేగంపేట పాఠశాల ఉపాధ్యాయుడు ప్రదీప్ కన్నా కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రదీప్ కన్నా మాట్లాడుతూ సేవా కార్యక్రమాల కొరకు ఎన్నారైలను సమన్వయ పరుస్తున్న గుండ శ్రవన్ కు ధన్యవాదాలు తెలియజేస్తు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్ పర్సన్ చిక్క రమాదేవి ఉపాధ్యాయులు పి సత్యానంద్, డి.గణేష్, గౌటే బాలరాజు, వియలక్ష్మి, వి.ప్రభ,రమాదేవి,హేమలత లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బుడిగే రేణుక పెంటయ్య గౌడ్

రాజాపేట,ఆగస్టు 28(నిజంచెపుతాం)

రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బత్తె%శీ% రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుకపెంటయ్యగౌడ్ పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లురుచిన్నపోచయ్య, బత్తెమ్ బాలరాజు,నర్సింహులు, సిద్ధులు,అశోక్,తమ్మలి అశోక్, డొంకెన భాస్కర్,కలకుంట్ల సంపత్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయడం విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆలేరు ఆగస్టు 28 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అదేవిధంగా రైతులు అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఆలేరు మండలంలో అన్ని ప్రాంతాలలో గ్రామాలలో ప్రభుత్వ భూములు అర్హులైన పేదలకు ఇవ్వాలని ఇంటి స్థలాలు సాగు భూములకు పట్టాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వాల పైన ఉద్యమాలను కొనసాగిస్తామని అన్నారు.

## యమహా షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



కోదాడ, ఆగస్టు 28 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల శ్రీనగర్ కాలనీలో హైవేపై ఓం నమో నారాయణ బిల్డింగ్ లో ఏర్పాటుచేసిన మున్నా మోటార్స్ యమహా నూతన షోరూంను ముఖ్యఅతిథిగా శాసన సభ్యురాలు నలమాధ ఉత్తం పద్మావతి రెడ్డి పాల్గొని ప్రారంభించారు అదేవిధంగా బిల్డింగ్ యజమాని ప్రముఖ పారిశ్రామికవేత్త సన్నె రామకృష్ణ పాల్గొని నూతన వెహికల్స్ ను కొనుగోలుదారుకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి సరి కొత్త టెక్నాలజీతో తయారైన వెహికల్స్ తక్కువ ధరలకు అందించి అందరికీ అందుబాటులో మంచి సర్వీసు అందించి కొనుగోలుదారుల మన్ననలు పొందాలని మున్నా మోటార్స్ నిర్వాహకులు ప్రమోద్, సురేందర్ రెడ్డి లను వారు కోరారు ఈ కార్యక్రమంలో జిఎం విజయ్ మరియు స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## జనగాం గ్రామంలో బోనాల పండుగకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ్మ కు ఆహ్వానం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో తేదీ,29-08-2024,బేస్తవారం రోజున జరగబోయే ముత్యాలమ్మ బోనాల జాతరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్ధంగు నరసింహ్మ,ను గ్రామ యువకులు,గురుమిద్ద లింగస్వామి,జక్కలి మల్లేష్ యాదవ్,బైకని రసూల్ కృష్ణ యాదవ్,బెల్లంకొండ సాయి,ఐతరాజు అబ్దుల్,ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షులుగా చెర్క వెంకటయ్య,

ప్రధాన కార్యదర్శి గా కొప్పు రామకృష్ణ

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28,(నిజంచెవుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షులుగా చెర్క వెంకటయ్య,ఉపాధ్యక్షులు గా రాసమల్ల యాదగిరి,ప్రధాన కార్యదర్శిగా కొప్పు రామకృష్ణ, కోశాధికారిగా రాసమల్ల సత్తయ్య,లను ఎన్నుకున్నారు.అనంతరం మాట్లాడుతూ గంగపుత్ర సంఘానికి మత్స్య కార్మిక పారిశ్రామిక వృత్తి అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్దలు,కుల సంఘ నాయకులు,యువకులు,పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మందుగుల లక్ష్మయ్య,కొద్దీ రోజుల క్రితం బైక్ పై వెళుతుండగా ప్రమాదం జరగడంతో హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్న విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులు పదవ తరగతి పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి15,000 పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిలువేరు అంజయ్య,దేశగోని కృష్ణ గౌడ్,ఉప్పల శ్రీనివాస్,జక్కిడి వెంకట్ రెడ్డి,మహేశ్వరం సంజీవ,రాపర్తి గోపి,దూసరి నారాయణ,గాదరి కిరణ్ కుమార్,కట్ట వెంకయ్య,యూసుఫ్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే అకస్మిక తనిఖీలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రజల ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది... హాస్పిటల్ లో ప్రతీ వార్డ్ సందర్శించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, హాస్పిటల్ లోని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు .. అనంతరం డాక్టర్స్ మరియు సిబ్బంది రిజిస్టర్స్ చెక్ చేసి డైట్ సంబంధించిన మెనూ నీ పరిశీలించడం జరిగింది.. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో మరియు పరిసరాలలో క్రమం తప్పకుండా సానిటైజేషన్ చేస్తూ శుభ్రంగా ఉంచాలని సానిటైజేషన్ పై ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.. అలాగే డాక్టర్స్ క్రమం తప్పకుండా రావాలి వారి డ్యూటీ సమయంలో అందుబాటులో లేనిచో వారిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.. అలాగే పేషెంట్స్ కి మంచి పోషక ఆహారాలు అందించాలని అన్నారు.. ఇకపై ఏరియా ఆసుపత్రి పై ప్రజల్లోంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించబోమని అన్నారు.. అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు మానేయాలని అన్నారు.. మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ హాస్పిటల్స్ కి ధీటుగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన చర్యలు మేము తీసుకుంటున్నాం.. ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా మాకు తెలియజేయండి వారి పై వెంటనే చర్యలు తీసుకుంటాము అని అన్నారు.. అలాగే కొత్తగా నిర్మాణం చేస్తున్న హాస్పిటల్ బిల్డింగ్ నీ కూడా త్వరగా పూర్తయ్యేలా కావాల్సిన నిధులను విడుదల చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది .. అలాగే రైస్ మిల్కర్స్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ లాంటి పలు స్వచ్ఛంధ సంస్థల ద్వారా హాస్పిటల్ లో కావాల్సిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రణాలికను సిద్ధం చేసాము అని అన్నారు... నా ఈ పదవి కాలం పూర్తయ్యే సరికి మిర్యాలగూడలో ప్రతీ పేద మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చి దిద్దుతాం అని అన్నారు...

## న్యాయం గెలిచింది,ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చింది

బిఆర్ఎస్ యువజన నాయకులు వాంకుడోతు రాజు నాయక్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 28, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు,ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడం చాలా హర్షనీయం,అని న్యాయం గెలిచింది ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు అయిందని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు రాజు నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర వహించిన మహిళ నాయకురాలు ఒక ఎంపీగా, ఎమ్మెల్సీగా, సేవలందించిన కవిత తెలంగాణ రాష్ట్రంలో మహిళ అభివృద్ధికి,హక్కుల కోసం కృషి చేసిన నాయకురాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారులు సంఘం డైరీ యాజమాన్యం కుమ్మక్కై మాకు అన్యాయం చేశారు-పాడి రైతులు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెపుతాం)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న సంగం డైరీ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. బుధవారం సంఘం డైరీ ప్రారంభోత్సవాన్ని అడ్డుకున్నారు. తమ డబ్బులు చెల్లించి ప్రారంభోత్సవం చేసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో ఆ డైరీ వీటి డైరీ పేరుతో నడిచింది. అది దివాలా తీయడంతో బ్యాంకుల నుంచి తీసుకున్న అప్ప సైతం ఎగ్గొట్టింది. దాంతో బ్యాంకులు వేలంపాట నిర్వహించి వీటి డెయిరీ విక్రయించారు. వేలంపాటలో సంఘం డైరీ వారు కొనుగోలు చేశారు. బుధవారం ప్రారంభోత్సవ వేడుక నిర్వహించింది. ఈ విషయం తెలుసుకున్న రైతులు డైరీ వద్దకు భారీగా చేరారు.బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కానీ సంఘం డైరీ యాజమాన్యం నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఆందోళనకు దిగారు. పాత కంపెనీ వీటి డైరీ కి తాము పాలు పోశామని రైతులకు డబ్బులు చెల్లించకుండా కొత్త యాజమాన్యం ఎలా ప్రారంభోత్సవం చేస్తారంటూ డిమాండ్ చేశారు.డైరీ లోపలికి వెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. డైరీ వద్ద రైతులు ఆందోళన చేస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు. రైతుల ఆందోళనలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో ఉద్రిక్త పరిస్థితిలో నెలకొన్నాయి.బ్యాంక్ అధికారులు సంఘం డైరీ యాజమాన్యం కుమ్మక్కై మాకు అన్యాయం చేస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

## 18వ విహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోల గాని వెంకటేష్ గౌడ్ గారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పట్టణ అధ్యక్షుడు సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

వేదికపై ప్రసంగించిన వెంకటేష్ గౌడ్ గారు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిర్ణయాలను ప్రశంసించారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, గీత కార్మికులకు 6000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని, వికలాంగులకు రాజకీయంగా 10 శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఉచిత బస్సు ప్రయాణం మరియు వికలాంగుల కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లిలివికలాంగుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మేకల నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వికలాంగుల చైతన్య రెడ్డి, పట్టణం ఇన్చార్జి పాల్వాయి సుధాకర్, నియోజకవర్గ ఇన్చార్జి తాళ్లపల్లి సురేష్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టిందని బాధపడకండి ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి-కలెక్టర్ నారాయణరెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెపుతాం)

రానున్న రోజులలో ఆడపిల్లలకే ప్రాధాన్యత ఉంటుందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. సుమారు.

3 -15 గంటల నిమిషాల పాటు ఏరియా ఆసుపత్రిలోని అన్ని వార్డులు, ఆపరేషన్ థియేటర్ వైద్య పరీక్షల గది, ప్రత్యేకంగా పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరి పట్ల మర్యాదగా వ్యవహరించాలని, కోరారు. ఆస్పత్రి తనిఖీ చేస్తున్న సమయంలో కాన్పుల థియేటర్ సమీపంలో నవజాత శిశువు (ఆడ శిశు వు) జన్మించిందని మహిళా రోధిస్తున్న దృశ్యం కలెక్టర్ కంటపడింది. వెంటనే ఆమె వద్దకు వెళ్లి ఆమె బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకోగా సార్ తమ కూతురికి మొదటి సంతానం కూతురు కాగా రెండో కాన్పులో సైతం ఒక గంట ముందు ఆడ శిశువు పుట్టిందని బాధతో కంటతడి పెట్టి ఈ విషయం కలెక్టర్ కు తెలియజేసింది. నవజాత శిశువును చేతుల్లో తీసు కొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్ల జన్మించిందని బాధ పడకండి. ఆడపిల్లలే ఇంటికి మహాలక్ష్మి అన్నారు. నాకు ఇద్దరు అమ్మాయిలు అని ... అమ్మాయిలకు మంచి చదువు చదివించండి పెళ్లి వయస్సు నాటికి అమ్మాయిలకు ప్రాధాన్యత ఉంటుంది అని నచ్చజెప్పి వారిని ఓదార్చారు. అప్పటివరకు కంటతడి పెట్టిన ఆమె నవ్వుతూ కలెక్టర్ చేతుల్లో ఉన్న నవజాత శిశువుని సంతోషంగా తమ చేతుల్లోకి తీసుకోవడం జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన మమతకు రెండో కానుపులో ఆడ శిశు వుకు జన్మనిచ్చింది. కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావు, ఆర్ఎంఓ ప్రజ్ఞా రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు: అవయవదానం పై అవగాహన సదస్సు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెబుతాం)

మరణానంతరం జీవించే అవకాశం అవయవదానంతోనే సాధ్యమని, ప్రతిఒక్కరూ ఈ అంశంపై అవగాహన కలిగి, ముందుకు రావాలని డైమండ్ ఐ బ్యాంక్ నిర్వాహకులు మాశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా డైమండ్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైమండ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, యువత సామాజిక దృక్పథం కలిగి ఉండాలని, అవయవదానం గురించి సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కృషి చేయాలని అన్నారు. నేత్రదానంతో ఇద్దరికి చూపు వస్తుందని, అవయవదానం ద్వారా ఎనిమిది మందికి కొత్త జీవితాలను ప్రసాదించవచ్చని, అలాగే కణజాలం దానంతో కూడా అవసరమైన వారికి సహాయం చేయవచ్చని గుర్తు చేశారు.అవయవాలను దహనం చేయకుండా దానం చేయాలనే నినాదంతో మిర్యాలగూడలో ఐ బ్యాంకును నిర్వహిస్తున్నామని, జిల్లాలో నేత్రదానం, అవయవదానం చేయాలనుకున్న వారు డైమండ్ ఐ బ్యాంకును సంప్రదించాలని శ్రీనివాస్ సూచించారు.అదనంగా, లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఈ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ 662వ రోజున అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముత్యాల రమేష్ జన్మదినం మరియు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు చెరుకూరి వీర శివరామ బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన సందర్భముగా, ఏరియా ఆసుపత్రిలోని రోగులకు మరియు వారి బంధువులకు అల్పాహార వితరణ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న దాతలకు మారం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ...



జిల్లాలో 1260 మంది ఆన్ లైన్ నమోదు..లిలి

సూర్యాపేట ఆగస్టు 28 నిజం చెపుతా%శీ% న్యూస్

రుణమాఫి లో భాగంగా రేషన్ కార్డు లేని వారికి కుటుంబ గుర్తింపు ప్రక్రియలో కాసారబాద్ గ్రామం నందు చేపట్టిన ఇంటింటి సర్వే ను సందర్శించిన.... జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణ మాఫీ అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కాసారబాద్ గ్రామం నందు నల్లబోతు సుకన్య భర్త రవీందర్ రెడ్డి ఇంటి వద్ద రైతు రుణమాఫీకి సంబంధించి రేషన్ కార్డు లేనివారి నుండి వ్యవసాయ అధికారులు పర్యటించి రైతుల యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసి రుణమాఫీ రైతు భరోసా యాప్ నందు వారి యొక్క వివరాలను నమోదు చేసే కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ కాలేదని ఎవరు ఆందోళన పడవల్సిన అవసరం లేదని షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో గ్రామంలో సంబంధిత కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉండి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు మరియు కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ అధికారికి అందజేయాలని సూచించారు.వ్యవసాయ అధికారి ఆ కుటుంబ సభ్యుల యొక్క ఫోటోను యాప్ లో పొందుపరచడం జరుగుతుందని అలాగే డిక్లరేషన్ కూడా ఆన్ లైన్ నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ రోజున 1260 మంది ఆన్ లైన్లో నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పట్టించుకోని ప్రభుత్వం



ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు కల్పించాలి-

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం-

బిజెపి పట్టణ నాయకులు జల్లా జనార్దన్.

కోదాడ, ఆగస్టు 28 (నిజం చెపుతాం)

ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు జల్ల జనార్దన్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు స్థానిక బిజెపి నాయకులతో కలిసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలోకనీస వసతులు లేక ప్రజలందరూ ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఆసుపత్రుల్లో వైద్యులను నియమించి ప్రజలందరికీ సరైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, మునగాల శీను, వంగల పిచ్చయ్య, నాగేంద్ర చారి, సాయి శర్మ, సంపేట భాగ్యరాజ్, మంచిగంటి సుబ్బారావు, శ్రీనివాసరావు, శివ,కనకమ్మ, కోటమ్మ, నాగేంద్రచారి,తదితరులు పాల్గొన్నారు.

## ద్రవరూప జీవన ఎరువుల వాడకం పై క్షేత్ర పరిశీలన

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 28 నిజం చెపుతాం:

ధ్రువ రూప జీవన ఎరువుల వాడకం పై క్షేత్ర పరిశీలన బుధవారం నాడు పెన్ పహాడ్ మండలంలో ఒగ్గు నాగయ్య గారి వరి క్షేత్రంలో ద్రవరూప జీవన ఎరువులు వాడకం పై క్షేత్ర పరిశీలన నిర్వహించినట్లు కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్రవరూప జీవన ఎరువులు అయిన అజోస్పరిల్లం, పాస్ఫో బ్యాక్టీరియా %ఉ% పొటాషియం బ్యాక్టీరియా ప్రతి ఒక్కటి 500 మి. లీఎఎ ఎకరానికి అందించారు. వీటిని వాడకం ద్వారా రసాయన ఎరువులపై పెట్టే ఖర్చు 25% తగ్గించవచ్చు అని తెలిపారు.



ఎకరం పొలానికి జీవన ఎరువును 500 మి.లీ. తీసుకొని 10 లీటర్ల నీటితో కలిపి 200 కిలోల పశువుల ఎరువు లేదా వర్మి కంపోస్ట్ లేదా ఏదైనా సేంద్రియ ఎరువుతో కలిపి దమ్ము చేసి నాటు వేసే ముందు లేదా నెలరోజుల్లోపు వాడుకున్నట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భూమిలో గడ్డ కట్టిన ఎరువులను ఈ ద్రవ రూప జీవనరులు కరిగించి మొక్కలకు అందజేస్తాయని దీని ద్వారా పంట యొక్క దిగుబడి పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో కే .వి. కే-శాస్త్రవేత్త డి.ఆదర్శ్ వరిలో చీడపీడల యజమాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఒగ్గు నాగయ్య, చిత్రం వేకోబు, మేడి రాజు, బిచ్చం, వ్యవసాయ విద్యార్థులు కె.విక్రమ్, ఎం.హేమంత్, ఎన్.పవన్ సాయి, టి.భార్గవ్ %ఉ%ఎం. దినేష్ సాయి %ఉ% కెవిక శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, డి. ఆదర్శ్ మరియు క్షేత్ర సహాయకుడు జి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కి సంబంధించి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ కాని వారు.

- **వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరు.**
- **మండల వ్యవసాయ అధికారి జావిద్.**
- **నేరేడు చర్ల 28(నిజం చెపుతాం న్యూస్):**
- **నేరేడుచర్ల మండలంలో గల రైతులకు విజ్ఞప్తి,**



1.రైతు రుణమాఫీ కి సంబంధించి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ కాని వారు , నేరేడుచర్ల మండలంలో గల బ్యాంకులలో పంట రుణం తీసుకున్న రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తును ఇవ్వవలసిందిగా కోరడం జరుగుతుంది,

మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి తెలుపవలసిందిగా కోరడం జరుగుతుంది. 2 .అదేవిధంగా వివిధ కారణాలతో రుణమాఫీ కాని వారు కూడా దరఖాస్తు ఇవ్వవచ్చు.3 .రేషన్ కార్డు ఉండి పంట రుణం రెండు లక్షల పైన ఉన్న రైతులు దరఖాస్తు ఇవ్వవలసిన అవసరం లేదు వాళ్లకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే వారి యొక్క ఖాతాలలో జమ అవడం జరుగుతుంది. 4,.రేషన్ కార్డు ఉండి పంట రుణం 2, లక్షల లోపల ఉన్న వాళ్ళు రుణమాఫీ కాకుండా ఉంటే అటువంటి రైతులు కూడా వచ్చి దరఖాస్తు పెట్టుకోవచ్చు. 5 . ఆధార్ కార్డుతో స్టేటస్ చెక్ చేసినప్పుడు నో డేటా ఫౌండ్ అనే కారణం వచ్చిన రైతులకు వారి యొక్క వివరములను ప్రభుత్వం సంబంధిత బ్యాంకుల నుండి తీసుకోవడం జరిగింది కావున వాళ్లకు ప్రభుత్వ నిధులు విడుదల చేసినప్పుడు వాళ్ళ ఖాతాలలో జమవుతాయి. ఫిర్యాదును ఇదివరకు ఇచ్చిన రైతులు మళ్లీ ఇవ్వవలసిన అవసరం లేదు కొత్తగా ఎవరైనా ఉంటే మాత్రం ఇవ్వవలసిందిగా కోరడం జరుగుతుంది.

## భారతీయ జనతా పార్టీ అత్యధిక సభ్యత్వాలు చేయాలి.

హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్ల శ్రీలతరెడ్డి.



పాలక వీడు 28(నిజం చెపుతాం న్యూస్):

పాలకవీడు మండల కేంద్రంలో మండల అద్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారతీయ జనతా పార్టీ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దిశా నిర్దేశం చేసినా లిబిజెపి రాష్ట్ర నాయకురాలు, బిజెపి సభ్యత్వ సూర్యాపేట జిల్లా కన్వీనర్ చల్ల శ్రీలతరెడ్డిశ్రీలతరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారుభారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి పాలకవీడు మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు100 సభ్యత్వాలు చేసిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారుఈ సందర్భంగా పాలకవీడు మండల బిజెపి సభ్యత్వ ఇన్చార్జిలుగా రమావత్ నరినాయక్, కొత్తూరు వేంకటేశ్వర్లు, కాటూరి శేషగిరిరావు లను నియమించడం జరిగిందిఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, పాలకవీడు మండల ప్రధాన కార్యదర్శి మంద లాజర్, గ్రామ అధ్యక్షుడు కొండ శ్రీను, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు లంజపల్లి నాగరాజు, మల్లికంటి నాగరాజు, బిజెపి నాయకులు కాట కృష్ణారెడ్డి, నాగేశ్వర్రావు, కుందూరు మట్టారెడ్డి, గంగుల సైదులు, విద్యాసాగర్, ఉపేంద్రచారీ, ఉట్ల నాగేశ్వర్రావు, రామావత్ సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు డి ఈ ఓ అశోక్ చేతుల మీదుగా నగతు బహుమతుల అందజేత



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 28 నిజం చెపుతాం:

గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు మండల పరిధిలోన అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎసిడి తెలంగాణ అసోసియేషన్ కాన్ బైర్య వారి సహకారంతో బుధవారం నగతు బహుమతి గా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా 60 వేల రూపాయలను పలువురు విద్యార్థులకు అందజేసినారు ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం అభినందించవలసిన విషయమని ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నంత స్థాయికి చేరుకోవాలని ఆశించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే మల్లారెడ్డి పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఏసీటీ తెలంగాణ అసోసియేషన్ లోని కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అనుములపురి శ్రీనయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దంతాల వాణి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ ను వెంటనే అరెస్టు చేయాలి...




సూర్యాపేట్ ఆగస్టు 28 నిజం చెపుతా%శీ% న్యూస్

కరీంనగర్ లో పి.డి.ఎస్.యు నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి.

పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా శ్రీ చైతన్య స్కూల్స్ ను నిర్వహిస్తూ, రాజ్యాంగేతర శక్తిగా వివరిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ ను వెంటనే అరెస్టు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) డిమాండ్ చేసింది. ఈరోజు సూర్యాపేట శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ అక్రమంగా విద్యా సంస్థలను నడుపుతున్నాడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో అనుమతులు లేకుండా పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. ఒకొక్క అడ్మిషన్ కు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ దానికి తగిన విధంగా సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ఇటీవలే సిద్దిపేట చిన్నపిల్లలు ఉంటున్న హాస్టల్లో సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు అనేక అవస్థలు పడ్డారన్నారు. అడ్మిషన్ ఫీజు మాత్రమే కాకుండా రవాణాపు, బుక్స్ , డ్రెస్ ల పేరుతో ఎక్స్ట్రా ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దందాను చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదన్నారు. ఖమ్మం నగరంలో అనేకమంది విద్యార్థులు శ్రీచైతన్య పాఠశాలల్లో చదివి, వారు పెట్టే ఒత్తిడి తట్టుకోలేక అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిబిఐ, ఈడి, ఏసీబీ లాంటి దర్యాప్తు సంస్థలతో విచారణ చేపించాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాలన్నారు. కరీంనగర్ లో పి.డి.ఎస్.యు జిల్లా రాణా ప్రతాప్ , మరియు ఎనిమిది మంది విద్యార్థి నాయకులకు అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలు మూతపడేంతవరకు పి.డి.ఎస్.యు చేస్తుందని దానికి దశలవారీగా ఉద్యమిస్తుందని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, నాయకులు, అభి, గోపి, మహేష్, నవీన్,పవన్, వినయ్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపర్తి పాఠశాలకు పూర్వ విద్యార్థులు మైక్ సెట్ బహూకరణ



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 28 నిజం చెపుతాం

లితుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల 1989-1999 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మైక్ సెట్ ను బహుకరణ చేశారు. ఇటీవల జరిగినటువంటి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మడవెల్లి శ్రవణ్ కుమార్ పూర్వ విద్యార్థులను పాఠశాలకు మైక్ సెట్ కావాలని కోరగా పూర్వ విద్యార్థులు వెంటనే స్పందించి దాదాపు 10000 వేలు విలువచేసే మైక్ సెట్ ను బుధవారం ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య మరియు పూర్వ విద్యార్థులు బొమ్మగాని రమేష్ ,ముత్యం రమేష్, కోటా సతీష్, భూక్య రవికుమార్, అన్నేబోయిన రమేష్, అన్నే బోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 28 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వెలుగు పల్లి గ్రామనికి చెందిన స్వర్గం అమృత - మల్లయ్య యాదవ్ కూతురు స్వర్ణలత , రాజశేఖర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొనద్యమకారులంతా కలిసి చిరునవ్వుతో ఎమ్మెల్యేతో కలిసి ఒక ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ ఓరుగంటి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు ఎనగందుల మల్లేష్ నేత, బొంకూరి రమేష్, రంజిత్ నాగయ్య హేమ్ల నాయక్ దుగ్యాల రవీందర్రావు ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు



సూర్యాపేట్ జిల్లా ఆగస్టు 28 నిజం చెపుతా%శీ% న్యూస్

విష జ్వరాల దృష్ట్యా ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగ చేసుకోవాలి

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రిని పరిశీలించి వార్డు వార్డు తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును తెలుసుకొని డాక్టర్లకు పలు సూచనలు చేశారు. విష జ్వరాలతో పాటు డెంగ్యూ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల మందులు పరీక్షలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు వైరల్ ఫీవర్ను డెంగ్యూగా భావించి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డెంగ్యూ వ్యాధిని ఎన్ఎస్ఓ పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. డెంగ్యూ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల మందులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ప్రజలు బయటి చికిత్సలు చేయించుకొని ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. విష జ్వరాన్ని డెంగ్యూగా భావించరాదని ఎన్ఎస్ఓ టెస్టు అనంతరమే డెంగ్యూ గా నిర్ధారణ చేసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే చెబుతుందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మందులతో పాటు 24గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. రోగులకు ఆహారంతో పాటు అన్ని రకాల వసతులను కల్పించడం జరుగుతుందని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని పొందాలని అన్నారు. అనంతరం కలెక్టర్ ప్రతి వార్డు తిరుగుతూ ప్రతి రోగిని పలకరిస్తూ సమస్యలు తెలుసుకొని డాక్టర్లకు సూచనలు చేశారు. పేదలు వెళ్లే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టిన కలక్టర్ వారానికి రెండుసార్లు వచ్చి రోగుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం పట్ల రోగులు ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి ఇన్చార్జి సూపరెంటెంట్ శ్రీకాంత్, జనార్దన్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి




సూర్యాపేట ఆగస్టు 28 నిజం చెపుతాం న్యూస్

విద్యాశాఖ లోని సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడం తో పాటు విద్యాశాఖ లో విలీనం చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష విభాగం విద్యాశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాల తో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రములో 22 వేల మంది జెజివిబిలలో, ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక విరాళాలు సేకరించి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు . సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గతంలో ప్రతిపక్ష నాయకుని హోదాలోఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సయ్యద్, కార్యదర్శి రాంబాబు, గగులోతు చిన్న, ఐఆర్ పిలు, టుటిఐలు, ఎల్ డి లు, ఎంఎస్ లు పిటిఐ లు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణంలోని రవి మహల్ లోలి ఈర్లపాటి వెంకట రామయ్య కుమార్తె వివాహ మహోత్సవానికి...



సూర్యాపేట ఆగస్టు 28 నిజం చెపుతా%శీ% న్యూస్

ఈర్లపాటి వెంకట రామయ్య కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి వర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ఇతరులు పాల్గొన్నారు

## కంపోస్ట్ ఎరువులు కేంద్రాలు పరిశీలన



నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి (ఆగస్టు 28)

గూడెం కొత్త వీధి మండలం రింతాడ, సంకాడ సచివాలయం పరిధి వర్మీ కంపోస్టులో తయారీ కేంద్రాలు పరిశీలించుట జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గూడెం కొత్తవీధి మండలం ఎస్ డబ్ల్యూ స్పేస్ 16 రింటికి 14 తయారీగా ఉన్నాయన్నారు.రింతాడా, సంకాడ వర్మి కంపోస్టు తయారీ కేంద్రాల్లో 10 టన్నుల ఎరువు నిల్వ ఉందన్నారు . మిగతా కంపోస్టు కేంద్రాల్లో కూడా ఎరువు తయారు చేయుటకు సిద్ధం చేశామన్నారు. వెంటాడ పంచాయతీ డి డి ఓ అరుణ కుమార్. సెక్రెటరీ సూర్యపడాల్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి. ...



సూర్యాపేట ఆగస్టు 28 నిజం చెపుతాం న్యూస్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

సూర్యాపేట: విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలోజరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుపిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగాఅమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2000 సంవత్సరం ఆగస్టు 28న సిపిఎం, వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్ బాగ్ లో అప్పటిచంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లనుపొట్టనపెట్టుకుంటున్నారు. 27 మంది పైన కాల్పులు జరపగా నెలలు తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారని ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించడం, బాష్ప వాయువు గోళాలు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లను వేయడం అనంతరం బుల్లెట్లతో కాల్చి చంపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు .పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని పెద్ద ఎత్తున 100 రోజులపాటు సిపిఎం, వామపక్షాలు, ప్రజా సంఘాలఆధ్వర్యంలో పోరాటం సమరశీలంగా జరిగిందని చివరి దశలో కాంగ్రెస్ కలిసి వచ్చి బషీర్బాగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపులుసు సత్యం,జిల్లా ఉపాధ్యక్షులుసోమపంగా జానయ్య,నారసాని వెంకటేశ్వర్లు,కడెం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వనం సోమయ్య, పులసరి వెంకట ముత్యం,గాజు గళ్ళ ముత్తయ్య, కల్లేపల్లి భాస్కర్,గుండు సైదులు,కిన్నెర వెంకన్న, జంపాల స్వరాజ్యం, కోడి ఎల్లయ్య,చారి,ఎల్లయ్య,క %శీ%డే బిక్షం పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 28 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన గజ్జెల సైదిరెడ్డి సూర్యాపేట పట్టణంలోని బాలాజీ నగర్ లో నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నారాయణ ప్రవీణ్ రెడ్డి, సముద్రాల రాంబాబు, లింగాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎల్.ఆర్.ఎస్. వ ధ్రువీకరణ చేసుకోవాలి.



ప్లాట్ల యజమానులకు తెలియజేసిన

తహసిల్దార్ సైదులు గౌడ్

నేరేడు చర్ల 28(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ వెరిఫికేషన్ జరిగే విధానాన్ని ఎల్.ఆర్.ఎస్. ఫ్లాట్ ఉన్న యజమానులు ప్రభుత్వంలో ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ చేసుకొని వున్నవారు వాటి వివరాలు పత్రాలు మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులకు ఎల్.ఆర్.ఎస్ అప్లికేషన్ చేసిన ఫామ్ ఫ్లాట్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేయించుకొని మున్సిపల్ రెవెన్యూ అధికారులకు సహకరించగలరని తాహసిల్దార్ సైదులు గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ఆర్ఎస్ వెరిఫికేషన్ అధికారి నేరేడుచర్ల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసయ్య మున్సిపాలిటీ ఆఫీస్ ఎల్ఆర్ఎస్ ఇంచార్జ్ తిరుమలగిరి సైదులు మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది రాజు ఫ్లాట్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీకి ఎన్నికల వరకేరాజకీయాలు:ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని ఆగస్టు28 (నిజం చెబుతాం) కేంద్రములో గాని రాష్ట్రములో గాని ఎన్నికల సమయములో మాత్రమే బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుందని ఎన్నికల అనంతరం దేశాభివృద్ధికి,రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి తెలిపారు.బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12,500కోట్లు, కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి 2500కోట్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనం అని పార్థసారథి తెలిపారు.ఈ రెండు ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి అయితే పోలవరం ప్రాజెక్టు ద్వారా రైతులకు, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని దీని ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి పెరగడమే కాకుండా రైతులు, యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయిని,ఇతర రాష్ట్రాలకు వలసలు కూడా తగ్గుతాయని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు...

## రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)28- ఆగస్టు

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం శేకూరు గ్రామ0లో రైతులు పంట కాలువ సమస్యను పరిష్కరించాలని గతవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్ళరు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల బుధవారం రైతుల కష్టాలను గమనించి కాలువపై స్వయ%శీ% గా పర్యటించి కాలువ మొదలైన దగ్గర నుంచి చివరి సాగువరకు పరిశీలించి కాలువ పై ఉన్న సమస్యలను స్వయ%శీ% గా చూసి సంబంధిత అధికారులతో సంప్రదించి కాలువ నీటి ప్రవాహానికి అడ్డుగా వున్న తూటికాడను తొలగించి రైతులకి నీరు ఇప్పించడం జరిగినది. రైతులు అందరూ పని చేసే ప్రభుత్వం ,రైతులభాదలు పట్టించుకొనే శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.గత 5 సంవత్సరములు వైసిపి పాలనలో ఈ కాలువను రైతుల భాధలను పట్టించుకొన్న నాథుడే లేదని వారు ఆరోపించారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగహన సదస్సు

ఆదోని ఆగస్టు28 (నిజం చెబుతాం) పట్టణంలో ఉన్న శ్రీ జ్యోతిర్మయి జూనియర్ కళాశాల నందు ఉన్నతాధికారుల ఉత్తర్వులు మేరకు ట్రాఫిక్ సిఐ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో భాగంగా సిఐ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపరాదని, అదేవిధంగా విద్యార్థులు ఎటువంటి యుటీజింగ్ గాని ర్యాగింగ్ గాని గంజాయి,మొదలైన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంచి మార్గంలో నడిచి ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు కళాశాలల యాజమాన్యలకు మంచి పేరు తీసుకురావాలని తగు సూచనలను ఇవ్వటమైనది

## హత్య కేసులో నిందుతులకి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించిన న్యాయస్తానం- ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్




పార్వతీపురం ఆగష్టు 28,(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి పోలీసు స్టేషనులో 2018 వ సంవత్సరంలో నమోదైన హత్య కేసులో 6గురు నిందితులకు 2వ అదనపు జిల్లా జడ్జి దామోదర్ యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ. 1100 /-లు చొప్పున జరిమానా విధిస్తూ ఆగష్టు 28న తీర్పు వెల్లడించినట్లుగా మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ బుధవారం తెలిపారు.కేసు వివరాలు : పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం, చిట్టిపూడివలస గ్రామానికి చెందిన యామక గౌరీశంకర్ అను వ్యక్తిని అతని భార్య అయిన యామక సరస్వతి కొంతమంది వ్యక్తులతో కలిసి గరుగుబిల్లి మండలం పరిధిలో గల ఐటీడీఏ పార్క్ వద్ద ముందుగా తను అనుకున్న పథకం ప్రకారం హత్య చేయించినది అని మృతుడు తండ్రి అయిన యామక అప్పలనాయుడు పిర్యాదు మేరకు గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ లో %జతీ.చీశీ 40/18, బ/ం 302, 397 తీ/ష 34 ఖూజ% గా కేసు అప్పటి ఎస్ఐ హరికృష్ణ నమోదు చేశారు. అనంతరం ఈ కేసును అప్పటి పార్వతీపురం సిఐ రాంబాబు దర్యాప్తు చేసి, నిందితులని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా గరుగుబిల్లి పోలీసువారు చర్యలు చేపట్టగా, నిందితులు పథకం ప్రకారం హత్యచేయించినట్లు నేరం రుజువు కావడంతో సదరు నిందితులు ఆరుగురుకి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.1100 /- రూపాయలు జరిమానా విధిస్తూ 2వ అదనపు జిల్లా జడ్జి దామోదర్ బుధవారం తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితులపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు గొర్లి వెంకట రమణ వాదనలు వినిపించగా, పాలకొండ డిఎస్పీ జి.వి. కృష్ణారావు పర్యవేక్షణలో సిఐ చినమేరంగి, గరుగుబిల్లి ఎస్ఐ రమేష్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ గొల్లు శ్రీహరి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితులకి శిక్షపడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించిన స్పెషల్ పిపి గొర్లి వెంకటరమణ ని ,అప్పటి దర్యాప్తు అధికారి అయిన రాంబాబు సిఐ,ఎస్ఐ లు హరికృష్ణ,రమేష్ నాయుడు కోర్టు కానిస్టేబుల్ గొల్లు శ్రీహరిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ గారు అభినందించారు.

## లక్కవరపు పేట రైతు భరోసా కేంద్రంలో రాజ్మా చిక్కుళ్ళు పంపిణీ



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (ఆగస్టు 28 )

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లక్కవరపు పేట పంచాయితీ లో 16 గ్రామాల రైతులకు 64, టన్నుల రాజ్మా చిక్కుడు విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న 90% సబ్సిడీతో రైతులకు రాజ్మా చిక్కుళ్ళు విత్తనాలు సకాలంలో పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది, పంచాయతీ వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు రాజ్మా పంట వేయాలని, ఎవరు అమ్మకానికి పాల్పడకూడదని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పాంగి,కోటేశ్వరరావు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్, ప్రసాద్ మహిళా పోలీస్ కంకిపాటి,నిర్మల, మరియు సచివాలయం సిబ్బంది, పంచాయితీ గ్రామ సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ పంచాయతీ ఎంపిటిసి సత్యనారాయణ, ఉప సర్పంచ్ గంగాధర్, వార్డ్ మెంబర్లు మరియు టిడిపి కూటమి పంచాయతీ నాయకులు శెట్టి రామారావు, వీరభద్రం, గేమ్మెల సాయి, మరియు రైతులు పాల్గొన్నారు

## పొన్నూరులో ఇసుక బుకింగ్ ఆన్లైన్ కౌంటర్ ప్రారంభం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)28- ఆగస్టు

గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశానుసార%శీ% పొన్నూరు నియోజకవర్గ%శీ% మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఆన్లైన్ ఇసుక బుకింగ్ కౌంటర్ ను కార్యాలయ డిటి ప్రశాంతి, కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించారు. నియోజకవర్గంలో ఇసుక కావలసిన గృహ వినియోగదారు ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఇసుక పొందవచ్చు అని డిటీ ప్రశాంతి మీడియా ద్వారా తెలిపారు. ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి పని కుమార్,పలువురు పాల్గొన్నారు.

## 29 నుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)28- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో ఈనెల 29 నుంచి శ్రీ సీతారామస్వామి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవం, మ హా కుంభాభి షేక ము లు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం మీడియాకు తెలిపారు. 12 అడుగుల అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు ఈనెల 29 నుంచి 31 తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రతిష్ట చార్యులు వడ్లమూడి సంగమేశ్వర దీక్షితులు పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. 29వ తేదీన ఉదయం గణేష పూజ, పుణ్యహాము, ప్రోక్షణ, యంత్రవింబ, సంస్కారములు, సాయంత్రం అగ్ని ప్రతిష్ట, జలాధివాసము జరుగుతాయన్నారు. 30వ తేదీన ధాన్య దినవాసము, ఆదివాసంగ, మహోత్సవములు దేవతామూర్తుల గ్రామోత్సవం జరుగునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో యావన్మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## విద్యుత్ పోరాటంలో అమరులైన వారికి సిపిఎం నివాళి. ...



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)28- ఆగస్టు

గుంటూరు జిల్లా, పెదకాకాని మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం 2000 సంవత్సరంలో బషీర్ విద్యుత్ పోరాటంలో అమరులైన వారికి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు వై నేతాజీ, మండల కార్యదర్శి శివాజీ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సాంబయ్య , బాబురావు పాల్గొన్నారు.

## పలువురు జనసేన పార్టీలో చేరికలు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)28- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు, జనసేన పట్టణ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పచ్చల తాడిపర్రు గ్రామం యువకులు జనసేన పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు పసుపులేటి సాంబశివరావు ,ఏనుగుల సుధాకర్ రావు,

షేక్ వలీ ,మారి అరుణ్ కుమార్, షేక్ మహబూబ్ సుభాని ,

మేకల శివరామ్,తాడిశెట్టి వెంకయ్య, మరికొందరు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పచ్చలతాడి పర్రు జనసేన నాయకులు వేంపాటి రాజేష్ హరి, శివరామకృష్ణ, పసుపులేటి వంశీ, వేంపాటి గోపికృష్ణ, వేంపాటి చంద్రశేఖర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ రానున్న రోజులలో మండలంలోని పలు గ్రామాలలో జనసేన పార్టీ బలోపిత దిశగా పనిచేయాలని జనసేన పార్టీ జెండా ప్రతి గ్రామంలో ఎగురవేయాలని ఆయన సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారికి నాగిశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 30న హెచ్ఐవి పై అవగాహనా ర్యాలీ



పార్వతీపురం, ఆగష్టు 28(నిజం చెపుతాం ప్రతినిధి) : హెచ్ఐవిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రెడ్ రన్ ర్యాలీని ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టీబి నియంత్రణాది కారి డా. ఎం వినోద్ కుమార్ తెలిపారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ర్యాలీ యూత్ ఫెస్ట్ ఆధ్వర్యంలో 30వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్ సి యం సెయింట్ పీటర్స్ స్కూల్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు మారథాన్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవి పై ప్రజల్లో ఉన్న అనుమానాలను, అపోహలను నివృత్తి చేయడానికి కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్ సి వాలంటీర్లు పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజవంతం చేయాలని కోరారు.

## నారన్నాయుడు వలస , గంగాడ పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు పూర్తి



పి చాకరా పల్లి ఎస్ఎంసీ వాయిదా

బలిజిపేట ఎంఈవో 1 సామల సింహాచలంపార్వతీపురం ఆగష్టు 28, (నిజం చెపుతాం ప్రతినిధి ) : బలిజిపేట మండలంలో బుధ వారం నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికల్లో జెడ్పీ హెచ్ ఎస్ నారన్నాయుడు వలస, గంగాడ డీపీ ఈపీ పాఠశాలల ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1సామల సింహాచలం తెలిపారు. పి చాకరాపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్ ఎం సీ ఎన్నికల కు నిబంధనల ప్రకారం తగిన కోరం లేనందున అక్కడ మరలా ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ వివరాలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

## 31 తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ.సర్వసభ్య సమావేశము



నిజం న్యూస్ జి కే వీధి /చింతపల్లి / అల్లూరి జిల్లా( ఆగస్టు 28)

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలా కేంద్రంలో.భారత కమ్యూనిస్టు పార్టీ. (%జ్రా ఱ% ) అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశము ఈనెల 31. తారీఖు శనివారం ఉదయం 11 గంటలకు. జరగబోయే సమావేశమునకు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్వం సిద్ధంనీ సిపిఐ. జిల్లా కార్యదర్శి పొట్టిక. సత్య నారాయణ గారు. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతమే జయంగా ప్రతి మండలంనుండిమండల కార్యదర్శిలు శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యత్వం పొందిన కామ్రేడ్స్ ప్రజా సంఘం నాయకులు అందరూ ఈ సమావేశానికి సకాలంలో హాజరుకావాలని అన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామక్రిష్ణ గారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జే వి సత్యనారాయణమూర్తి గారు. రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి ప్రసాద్ గారు ముఖ్య అతిధులుగా. పాల్గొంటున్నారునీ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు పేట్ల పోతురాజు

కంకిపాటి సత్తిబాబు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇంగువ రామారావు. వంతల టిస్ బాబు. ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు....

## 90% సబ్సిడీపై పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ



నిజం న్యూస్ జి కే వీధి అల్లూరి జిల్లా (ఆగస్టు 28)

అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, రింతాడ పంచాయితీ సచివాలయం 2 కార్యాలయం దుచ్చరపాలెంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,ఎంపీటీసీ 2 కిల్లో ఈశ్వరమ్మ,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మరియు ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత 90% సబ్సిడీపై పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విత్తనం మొలక శాతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు..రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని,రాజ్మా విత్తనాలను దళారులకు విక్రయించకుండా రైతులు పంట వేసుకోవాలని,పంచాయతీలలో రైతు సేవా కేంద్రం ద్వారా అన్ని రకాల వ్యవసాయ పంటలకు సాగు చేయడానికి మెలుకువలు రైతులకు సేవలందిస్తున్నామని అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ 2 కిల్లో ఈశ్వరమ్మ,ఉప సర్పంచ్ సోమేష్ కుమార్,వార్డు సభ్యులు యస్ జోగిపడాల్,జి పాల్సు,సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత, మహిళ పోలీస్ లక్ష్మి,ఎన్డీఏ కూటమి నాయకులు యం శరభన్నదొర,కె బాలరాజు,వి పాండురాజు, యస్ సంజీవ రావు, వైసిపి నాయకులు బి వెంకటరావు,చందు మరియు వివిధ గ్రామల రైతులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల నారు మొక్కలు పెంచాలి



పార్వతీపురం, ఆగస్టు 28(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో కనీసం 10 లక్షల నారు మొక్కలు పెంచాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అటవీ శాఖ అధికారులను కోరారు. మొక్కలు పెంచుటకు అవసరమైన నర్సరీలను ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నర్సరీలను ఏర్పాటుకు అనువైన స్ స్థలాలను గుర్తించాలని ఆయన సూచించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఫలాలు అందించే మొక్కలు, జీవ వైవిధ్యానికి ఉపయోగపడే మొక్కలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. మొక్కలు వల్ల ఫలసాయం రావాలని, వాటికి విలువ ఆధారిత ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో అవసరమయ్యే మొక్కల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవాలని తదనుగుణంగా నర్సరీలలో మొక్కలు పెంచాలని అన్నారు. మొక్కలు నాటుటకు అనువైన ప్రదేశాలు గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బ్రతకాలని ఆయన స్పష్టం చేశారు. మొక్కలు వలన భూసార పరిరక్షణ జరుగుతుందని అన్నారు. అటవీ ప్రాంతంలో చెక్ డాంలను నిర్మించి భూగర్భ నీటి జలాలు పెరిగేటట్లు చర్యలు చేపట్టాలని సూచించారు.

### 30న వన మహోత్సవం

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఈ నెల 30న చేపట్టుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రతినిదులు, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని ఆయన అన్నారు. మొక్కలు నాటడం ప్రజా ఉద్యమంగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలు - ప్రకృతి మధ్య బలమైన ప్రేమానురాగాలు ఉండాలని తద్వారా పర్యావరణ సమతుల్యత వస్తుందన్నారు.

జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి ప్రసూన మాట్లాడుతూ ఈ ఏడాది "ఏక్ పెద్ మా కె నామ్" శీర్షికన వన మహోత్సవంను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సీతానగరం మండలం గుచ్చిమి రిజర్వ్ అటవీ ప్రాంతంలో అర హెక్టారు భూభాగంలో 30వ తేదీన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. హరిత ఆంధ్ర ప్రదేశ్ ఉద్యమంలో భాగంగా 2029 సంవత్సరం నాటికి 50 శాతం భూభాగం మొక్కలతో నిండి ఉండాలనే సంకల్పంతో కృషి చేస్తున్నామని వివరించారు.

## తెలంగాణలో సంగం డెయిరీ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల...



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)28- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు సంగం డైయిరీ కార్యకలాపాలు తెలంగాణ రాష్ట్రానికి విస్తరించే లక్ష్యంతో బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామం లో లక్షన్నర లీటర్ల కెపాసిటీతో అ త్యా ధు ని క మై న యంత్రసామగ్రితో కూడిన ట్రయల్ రన్ పూజా కార్యక్రమాన్ని చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర ఆయన సతీమణి జ్యోతిర్మయి ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకవర్గసభ్యులు, మేనేజింగ్ డైరెక్టర్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ధూళిపాళ్ల మాట్లాడుతూ సంగం నుండి తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాదు, మహబూబ్నగర్ తదితర జిల్లాలకు డైరీ ఉత్పత్తులను వినియోగదారులకు అందించే లక్ష్యంతో ఉన్నామనీ ఈ డైరీ ప్లాంట్ కు అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఆరు చిల్లింగ్ సెంటర్లను త్వరలో ఏర్పాటు చేయబోవుతున్నామని నరేంద్రకుమార్ తెలియచేసారు. భవిష్యత్తులో మూడు లక్షల లీటర్ల కెపాసిటీ కి విస్తరించు విధముగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసామన్నారు. అనంతరం పాలకవర్గ సమావేశ%శీ% జరిగినది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆలయాల అభివృద్ధి కొరకు పాటుపడే దాతలను అవమానపరచకండి

**- దేవుని విషయంలో రాజకీయాల జోక్యం ఉంచకండి.**
**- ఎన్నారైలు దాతల వేడుకోలు.**



గార్ల, ఆగస్టు 28 , నిజం న్యూస్:-గార్ల మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టకు సహకరించాలని, దేవాలయం పునర్నిర్మాణ కొరకు ఎంతో ఆర్థికంగా తోడ్పడిన, దాత ఎన్నారై, రాంపురం గ్రామ నివాసి, అమెరికాలో నివసిస్తున్న పులి గోపాల్ రెడ్డి శ్రీమతి ప్రమీలరెడ్డిలు కోరారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రమీల రెడ్డి మాట్లాడుతూ, దంపతుల మైన డాక్టర్ పులి గోపాల్ రెడ్డి, ప్రమీల రెడ్డి, దంపతులు గుడి నిర్మాణానికి గతంలో ఒక కోటి ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం దేవాలయంలో ధ్వజస్తంభం పునర్ ప్రతిష్ట నిర్మాణానికి సుమారు 10 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చామని తెలిపారు. ధ్వజస్తంభం పునర్ ప్రతిష్ట నిర్మాణానికి ఆలయ కమిటీ ఎండోమెంట్ అధికారులు స్థానిక పెద్దలు, అర్చకులు అన్ని ఏర్పాటుకు పూర్తి చేశారని, ఖరారు కూడా అయ్యాయని, దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తూ ప్రాంతం నుండి కార్యక్రమానికి హాజరు కావాలని, ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమరచంద్, కమిటీ మరియు స్థానిక పెద్దలు పిలుపు ఆహ్వానం మేరకు రావడం జరిగిందని అన్నారు. మేము అమెరికా నుండి 11 వేల కిలోమీటర్ల దూరం నుండి దేవుని కార్యక్రమం కాబట్టి, వయసు సహకరించకున్నా, ఎన్నో వయ ప్రయాసలకు ఓర్చి, ఆలయానికి వచ్చామని వారు అన్నారు. కానీ కొన్ని రాజకీయ పరిస్థితుల సరిగా లేక కొన్ని అనివార్యా కారణాలు అనగా ప్రోటోకాల్ పాటించలేదని, కొత్త కమిటీ ఏర్పడిన తర్వాత ధ్వజస్తంభ ఏర్పాటు చేయాలని, ఆలోచనలతో, తదితర స్వార్థ రాజకీయ కారణాలతో, కార్యక్రమం వాయిదా పడడం, మా కుటుంబాన్ని మమ్ములను, గుడి దాతలను భక్తులను నిరాశకు గురి చేసిందని విచారం వ్యక్తం చేశారు. సంబంధిత ప్రజా ప్రతినిధులను, అధికారులను, కూడా అప్రోచ్ అయ్యామని, కానీ మా విన్నపం ఎవ్వరూ ఖాతార్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా దేవుని కార్యక్రమాలు ఉన్నప్పుడు అందరూ ఐక్యత నిస్వార్ధంగా పనిచేయాలని ప్రమీల రెడ్డి ఆవేదన బాధతో కన్నీళ్ళతో విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి పౌరుల బాధ్యత

**- రేవల్లి ఎస్ఐ రాము**



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని భద్రత నియమాలు పాటిస్తూ వాహనం నడపాలి అని స్థానిక ఎస్సై రాము అన్నారు. ఈ సందర్భంగా బుధవారం తలుపునూరు గ్రామంలో శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలు నిర్వహణ, నేటి యువత పాటించవలసిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ కరపత్రాలని ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేకంగా మీ యొక్క వాహనాలు మైనర్లకు ఇవ్వరాదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రాత్రి వేళలో డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు డ్రైవర్ ను హిప్నాటిజం చేస్తుందని, కళ్ళు తెరిచి ఉన్న మెదడు ప్రమాదాన్ని పసిగట్టలేదు. రాత్రిపూట డ్రైవింగ్ చేసే వాహనదారుడు ప్రతి రెండున్నర గంటలకు ఒకసారి వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత మీరు వానని డ్రైవింగ్ ప్రారంభించాలన్నారు. ప్రత్యేకంగా మీ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించరాదుఅని తెలుపుతూ ప్రమాదం కాచుకుని ఉంటుంది కాబట్టి డ్రైవింగ్ లో అప్రమత్తంగా ఉండండి అని, బాధ్యతగా వాహన పొల్యూషన్, ఇన్సూరెన్స్ తీసుకోవాలి, బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ మీ మీ గ్రామానికి చేసే ప్రయాణం, వాహనం జాగ్రత్తగా సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి. తదితర అంశాలపై గ్రామ యువతకు,ప్రజానీకానికి, పెద్దలకు,సూచనలు సలహాలను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ సభ్యులు కావాలి కృష్ణ, రేవల్లి పోలీస్ స్టేషన్ పరిరక్షణ అధికారి హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచి వెంకటయ్య, గ్రామ పెద్దలు కావలి గోవర్ధన్, ఎల్ల స్వామి, కురుమూర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్,యాదయ్య,నందు,నవీన్, ఉమ్మనోనీ కృష్ణ, సురేష్, జలీల్, పజిల్, షబ్బీర్, అంజి,పవన్, కావలి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్ ఆగస్టు 28(నిజం చెపుతాం )నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ ఎ సి ) తెలంగాణ భవన మరియు కార్మిక సంక్షేమ మండలి వారి సౌజన్యంతో వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని బుధవారం రోజున ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు వారి సతీమణి కాంత కుమారి కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర భవన మరియు కార్మిక సంక్షేమ మండలి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాలని, ఈ కుట్టుమిషన్ శిక్షణకు సంబంధించి మహిళా సోదరీమణులు నన్ను కలిసి శిక్షణ గదికి అద్దె చెల్లించే విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పిన వెంటనే,గదికి సంబంధించిన అద్దె నేనే స్వయంగా చెల్లించి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని,శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్స్ తో పాటు కుట్టు మిషన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని,ఇప్పుడు 28 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,మరో విడతలో మరికొంత మందికి శిక్షణ ఇస్తామని,శిక్షణ విషయంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సంధర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి...



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( నిజం న్యూస్) నారాయణపేట పట్టణం లోని ముస్లిం కమ్యూనిటీ స్మశాన వాటిక కోసం అదనంగా పది ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ నారాయణపేట కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ కు వినతిపత్రం తో పాటు స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డికి సైతం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఇచ్చిన లెటర్ ను కూడా జిల్లా కలెక్టర్ కు అందచేశారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక 200 ఏళ్ల క్రితం నాటిదని,పెరుగుతున్న ముస్లిం జనాభాకు అనుగుణంగా అందులో స్థలం సరిపోవడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ స్మశాన వాటికకు అనుకోని పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ముస్లిం పెద్దలు జిల్లా కలెక్టర్ ను కోరారు. స్థల సేకరణ చేయించి స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు మైనార్టీ నాయకులు తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మరియు కౌన్సిలర్ ఎండి. సలీం, మాజీ కౌన్సిలర్ నవాజ్ ముసా, ఈద్గా కమిటీ చైర్మన్ మరియు కౌన్సిలర్ ఆమిరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షు డు మహిమూద్ ఖురేషి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యూసుఫ్ తాజ్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ చాంద్,అజీమ్ మడికి,మూర్తుజా చాంద్,మైనొద్దీన్ పోర్ల,వాహిద్,తాజద్దీన్ హాజరి,తదితరులు ఉన్నారు.

# నేత్ర పర్వంగ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రం ఆధ్యాత్మిక నగరం ధార్మికత భక్తి భావం ఎక్కువ కలిగిన ఈ పట్టణంలో హిందువుల పండుగలకు ఎంతో ప్రత్యేకత ఉంది. బుధవారం జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసభరితంగా నేత్రపర్వంగా జరిగాయి. ఈ వేడుకలలో నారాయణపేట పట్టణంలోని మడి, దూల్ పేట, లైన్ వాడకు చెందిన సోమవంశి క్షత్రియ సమాజ్ (ఎస్ ఎస్ కే ) యువకులు ఇక్కడి సెంటర్ చౌక్ లో ఏర్పాటు చేసిన 20 అడుగుల ఎత్తులోని ఉ ఉట్టిని కొట్టడం ఎంతో ప్రత్యేకం. బుధవారం జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో ప్రతి ఏటా మాదిరిగానే సెంటర్ చౌక్ లో ఏర్పాటు చేసిన 20 అడుగుల ఎత్తులోని ఉట్టిని మడి, దూల్ పెట్, లైన్ వాడ, ఎస్ ఎస్ కే సమాజ్ కు చెందిన యువకులు భారీ జన సందోహం మధ్య ఉట్టి ని పగలగొట్టి చూపరులను అబ్బురపరిచారు. ఆయా వీధులకు చెందిన యువకులు, తమ తమ వీధుల నుంచి ప్రత్యేక వాహనాలపై శ్రీకృష్ణ చిత్రపటంతో కోలాటం, చెక్కభజనలు చేస్తూ సెంటర్ చౌక్ లో చౌక్ బజార్ మిత్రమండలి వేదిక వద్దకు చేరుకుని జనం చప్పట్ల మధ్య 20 అడుగుల ఎత్తులోని ఉట్టిని ఆయా వీధులకు చెందిన యువకులు పిరమిడ్ ఆకారంలో ఏర్పడి కొట్టడం బుధవారం నాటి జన్మాష్టమి వేడుకలకు ఎంతో శోభను చేకూర్చింది. పట్టణంలోనీ వివిధ వీధులలో ఏర్పాటుచేసిన ఉట్టి లను అర్ధరాత్రి వరకు పగలగొట్టారు. కాగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నారాయణపేట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విద్యుత్ పోరాటం అమరుల త్యాగం చిరస్మరణీయం: సిపిఐ



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 28 విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సిపిఐ నేతలు అన్నారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఆగస్టు 28, 2000 సంవత్సరం హైదరాబాద్ బషీరాబాద్ లో విద్యుత్ పోరాటం సందర్భంగా పోలీస్ కాల్పుల్లో మరణించిన అమరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ల చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ బ్యాంక్ షరతుల్లో భాగంగా విద్యుత్ ఛార్జీల పెంపుకు ఆనాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం పూనుకొందన్నారు. దానికి వ్యతిరేకంగా వాపక్షాలు చలో అసెంబ్లీ నిర్వహించాయన్నారు. అసెంబ్లీ వైపు దూసుకుపోతున్న ఆందోళనకారులపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారన్నారు. ముగ్గురు అమరులు పోరాటంలో అమరులయ్యారన్నారు. ఆ పోరాటం ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపిందన్నారు. ఫలితంగా తర్వాత వచ్చిన ఏ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుకు సాహసం చేయలేదన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం, పేదరికం, రైతులు కూలీలు శ్రామికుల సమస్యలు పెరిగాయి అన్నారు. విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి కళావతమ్మ, పృథ్వీనాదం, రమణ, కాకం కాశన్న, కాశి, జయమ్మ, శిరీష,బిఆర్ఎస్ నాయకులు రాగి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు కార్పొరేటర్ బన్నాల

**- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ చిల్కానగర్ డివిజన్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28,( నిజం న్యూస్)చిల్కానగర్ డివిజన్లోని మరి చెట్టు నుండి శివాలయం వైపు 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు సీసీ రోడ్డు నిర్మాణ సమయాన అధికారుల పర్యవేక్షణ ఉండాలని ,నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగిందిలి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ చిల్కానగర్ డివిజన్ లో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ డివిజన్ నీ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు, కార్యక్రమంలో డి ఈ నిఖిల్ రెడ్డి, %రాజు% రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాస శేఖర్ , ఎండీ షఫీ,ఎండీ హనీఫ్, సుందర్,అనసూయ, శైనజ్ బేగం, శ్యామ్ , రాజు, అసోసియేషన్ సభ్యులు , కాలనీ మహిళలు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, పి వై ఎల్ యువజన సంఘాల డిమాండ్

**- మెట్రో పార్కింగ్ చార్జీల వసూళ్లు ఆపాలి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28,( నిజం న్యూస్)మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్ళను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టి సంస్థలు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్, పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ లు డిమాండ్ చేశారు. బుధవారం యువజన సంఘాల సమావేశం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదే అని వారు అన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 29న నాగోల్ మెట్రో పార్కింగ్ వద్ద సంతకాల సేకరణ, 30 న మియాపూర్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులచే సంతకాల సేకరణ చేస్తామని, అనంతరం మెట్రో ఎం.డి కి వినతి పత్రం ఇచ్చి, సమస్యను వివరిస్తామన్నారు. అయినా వసూళ్లపై వెనక్కి తగ్గక పోతే.. సెప్టెంబర్ 1న చలో నాగోల్ మెట్రో స్టేషన్ పిలుపునిచ్చి ఆందోళన చేస్తామని వాళ్లు తెలిపారు. ఇకనైనా మెట్రో సంస్థ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని వాళ్లు కోరారు. ఈ సమావేశంలో మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్ (ఏ.ఐ.వై.ఎఫ్), ఎం. రవి కుమార్, బి. ఎస్ కృష్ణ, మనోహర్ (పి.వై.ఎల్), జావిద్, హష్మీ (డి.వై.ఎఫ్.ఐ), నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**- ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**



కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 28 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 236 మందికి డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, బి.పి,షుగర్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ ప్రసిడెంట్ లక్ష్మారెడ్డి, నరసింహా రెడ్డి, జూలూరి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, ఓంకారం, గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ యాదవ్, లక్ష్మీదేవి రఘురాములు, గడ్డ మీది తండా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్, కమల్ వెంకటయ్య, కానుగుల దశరథం, గౌడ సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, రాము నాయక్, కళ్యాణ్ కార్ రాజు, ఎండీ.జాంగిర్, అసత్, తిరుపతయ్య, అయిలయ్య, శ్రీనివాస్, విష్ణు, భీమ్లాల్ దశరథం, ఏం లాల్, శ్రీరామ్ నాయక్, భాస్కర్, చక్రి, సంపత్ కుమార్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000/ ఆర్థిక సాయం



కల్వకుర్తి కడ్తాల్ మండలం ఆగస్ట్ 28 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):కడ్తాల్ మండలం పరిధిలోని లోని గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ గడ్డ తండ లోని పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసాని ఇస్తుంది. ఈరోజుల్లో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే గగనం అవుతున్న తల్లిదండ్రులకు తానున్నానని ధైర్యాన్ని కల్పిస్తుంది. వెయ్యి అబద్ధాలాడైనా ఆడపిల్ల పెళ్లి చేయాలంటారు పెద్దలు ఇదే సామెతను అక్షరాల నిజం చేస్తుంది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్. పేదోడింట్ల ఆడపిల్ల వివాహం ఉందని తెలుసుకుంటే చాలు ఆ అమ్మాయి వివాహానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం 21000 తో పాటు పట్టు చీర పంపిణీ చేస్తుంది. అందులో భాగంగా కీర్తిశేషులు జర్పుల శాంతి పాండు దంపతుల కూతురు జర్పుల గీత వివాహానికి 21000 ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం తో పాటు పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ శారద దంపతుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్,కిషన్, జగన్, వినోద్, చిత్రా,లక్ష్మి,సోనా లాలీ, అనిత కవిత, తండ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ లో ప్రారంభమైన వార్షిక క్రీడలు



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ (నిజం చెబుతాం) ఆగస్టు 28 శ్రీరాంపూర్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షిక క్రీడలు శ్రీరాంపూర్ లోని ప్రగతి స్టేడియంలో ఘనంగా ప్రారంభమైనాయి క్రీడలలో భాగంగా వాలీబాల్ ఆటను ప్రారంభించడం జరిగినది ఇందుకుగాను ముఖ్య అతిథులుగా ఏరియా ఇన్చార్జి జిఎం టీ శ్రీనివాస్ ఏరియా ఎస్ ఓ టు జిఎం సత్యనారాయణ చీఫ్ కోఆర్డినేటర్ గా డీజిఎం పర్సనల్ అరవిందరావు గౌరవ కార్యదర్శి ఆర్కే న్యూటెక్ సీనియర్ పిఓ పాల్ సృజన్ ఏఐటీయూసీ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా ఆర్గనైజింగ్ కార్యదర్శి స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ సకినాల నరసయ్య మరియు వివిధ క్రీడల కెప్టెన్లు మరియు క్రీడాకారులు ఉద్యోగులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదవాలి



**- మైనార్టీ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (నిజం న్యూస్)విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కొరకు కష్టపడి చదవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ అధికారి ఎం.ఏ.రషీద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ స్కూల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం విరివిగా మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ ఖాన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న, గోదావరిఖని లో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి



రామగుండం ఆగస్టు 28,నిజం న్యూస్. ఐ ఎఫ్ టీ యు జిల్లా ముఖ్యుల సమావేశం గోదావరిఖని గాంధీ నగర్ లోనీ ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో జరిగింది.ఈ యొక్క సమావేశం లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 8న,ఆదిత్య హెూటల్ బ్యాంకెట్ హాల్, గోదావరిఖని లో జరుగు ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను,3 నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతీయ సదస్సు జరుగుతుందన్నారు.ఈ సదస్సు లో ప్రధానంగా నాలుగు లేబర్ కోడులు,మూడు క్రిమినల్ చట్టాల పై ప్రదీప్ ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్స్ సమస్యలపై టి శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి, అసంఘటిత రంగ కార్మికులు సమస్యలు జీవోలపై ఐ కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు బోధిస్తారు.ఈ సదస్సు కు కరీంనగర్,పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్.జిల్లాల నుండి కార్మిక వర్గ ప్రతినిధులు పాల్గొంటారు.ఈ సదస్సుకు అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న,జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్,ఎం దుర్గయ్య ,బి బుచ్చయ్య,కొంౘ్ర మొగిలి,తిప్పని రాంకీ,ఎడ్ల రవికుమార్,ఎం కాంతయ్య,ఎస్ రమేష్, బండ పద్మ,పీ వెంకటస్వామి.తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ద్వారా.. రామగుండం కార్పొరేషన్ కి విద్యుత్ దీపాల పంపిణీ



రామగుండం ఆగస్టు 28, నిజం న్యూస్. రామగుండం నగరంలో అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి వీలుగా.. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ద్వారా 90 వాట్ల అన్ అన్ సామర్థ్యం కలిగిన 150 విద్యుత్ దీపాలను ఇప్పించిన రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కు, నగర మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు, పలువురు కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. రూ.5 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వీధి దీపాల మెటీరియల్ ను మంగళ వారం మేయర్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా ,బాల రాజ్ కుమార్ సమక్షంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఇంజనీరింగ్ ఎలెక్ట్రికల్ అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలో వీధి దీపాల నిర్వహణ భాద్యతలు చూస్తున్న ఇ ఇ ఎస్ ఎల్ సంస్థ కొత్త వీధి దీపాలను సరఫరా చేసే విషయంలో తాత్సారం చేస్తుండడంతో ఎం ఎల్ ఎ చొరవ తీసుకొని ప్రజల ఇబ్బంది తీర్చడానికి వీధి దీపాలు ఏర్పాటు చేయడానికై ఆర్ ఎఫ్ సి ఎల్ ,ఎన్ టి పి సి సంస్థల ద్వారా మెటీరియల్ ఇప్పించడం హర్షణీయమని అన్నారు.ఎం ఎల్ ఎ కోరిన వెంటనే స్పందించి వీధి దీపాలను అందించిన ఆర్ ఎఫ్ సి ఎల్ ,ఎన్ టి పి సి సంస్థల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త వీధి దీపాలు కొనుగోలు చేయడానికి నగర పాలక సంస్థ వద్ద అవసరమైన ఆదాయ వనరులు లేనందున మరిన్ని వీధి దీపాలను అందించి సహకరించాలని వారు కోరారు.ఈ సందర్భంగా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య ,పెద్దెల్లి ప్రకాష్ , ఆర్ ఎఫ్ సి ఎల్ సీనియర్ మేనేజర్ ( ఎలెక్ట్రికల్ ) అమోల్ సోనోరె , అసిస్టెంట్ మేనేజర్ ( హెచ్ ఆర్ ) అజయ్,నగర పాలక సంస్థ అధికారులు మునీ%శీ%దర్ ,రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ను పరమర్శించిన చైర్మన్ హరీష్ రెడ్డి



గూడూరు ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెబుతాం) గూడూరు మండలం సీతానగరం గ్రామం లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి సోదరుడు సందీప్ రెడ్డి మరణ వార్త తెలుసుకొని స్వగ్రామమైన సీతానగరం వెళ్లి పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి గారు వారి వెంట మార్కెట్ సెక్రటరీ మీనా కుమారు డైరెక్టర్స్ రమేష్ సమ్మెట శ్రీనివాస్ గౌడ్ సోమన్న కాంధిక సుమలత దామోదర్ ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు



చెన్నరావుపేటరిపోర్టర్ ఆగష్టు 28(నిజం న్యూస్ ) బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం బెయిల్ పై విడుదల కావడం పట్ల బీఆర్ఎస్ మండల నాయకులు బోడ బద్దు నాయక్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను పార్లమెంటు ఎన్నికల ముందు కుట్రపూరితంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకే కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించి ఐదు నెలలు జైల్లో ఉంచారన్నారు. బిజెపి కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే కవిత మీద చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఆంధ్ర పాలకుల మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్ ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికే కవితను అరెస్టు చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీని బిజెపిలో/ కాంగ్రెస్ లో విలీనం చేస్తారంటూ చేస్తున్న చవకబారు ప్రకటనలు మానుకోవాలని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో భూక్య కిమ నాయక్.బోడ ధంజ. భూక్య స్వామి.బోడ రవి నాయక్.శంకర్. గుగులోత్ వీరన్న.నర్సు.భూక్య లచ్చిరాం. వాంకుడోతు బాలు.అజ్మీర మోహన్.దేవా.వీరస్వామి.శివ.భీము.నరసింహ. బోడ సాగర్ నాయక్ బోడ మురళి నాయక్.తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రామగుండం వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు




రామగుండం ఆగస్టు 28, నిజం న్యూస్. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతాము.పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,ఐపిఎస్ ఈరోజు రామగుండము పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ రామగుండం వారి సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) హెల్త్ క్యాంపును ప్రారంభించి, ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ దుమ్ము,దూళి,వెహికల్ పొల్యూషన్ కి గురి కావడం జరుగుతుంది అని అన్నారు.కావున ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య,జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాల విషయం లో జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు.వైద్య సేవలు అందించిన డాక్టర్లకు,మరియు ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన లయన్స్ క్లబ్ వారికీ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపినారు.సిబ్బందికి.వి. టెస్ట్,డెంటల్ సమస్యలు,ఆర్థోపెడిక్, బీపీ, షుగర్,ఈసీజీ, అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యపరీక్షలు నిర్వహించారు.పోలీసు అధికారులు సిబ్బంది 300 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది.సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల సిపి తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని,ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు అధికారులు,సిబ్బంది సిపికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర,ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు,ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,పెద్దపల్లి



ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ఐ లు దామోదర్, మధు, శ్రీనివాస్,సంపత్, వామన మూర్తి లు,లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జోన్ చైర్మన్ కే రాజేందర్. సెక్రటరీ ఎల్లప్ప,ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి,డాక్టర్స్ కె. లక్ష్మి ప్రసాద్ ఎండీ జనరల్ , కె. గోపి కృష్ణ,ఎమ్ ఎస్, ఎం సీ హెచ్ (యూరోలజీ), శ్రీకాంత్ఎమ్ డీ ఎస్ నాగి రెడ్డి, ఎమ్ ఎస్ ఆర్థో, దుర్గ ప్రసాద్, ఎమ్ ఎస్ ఓ పీ టి హెచ్, మల్లికార్జున్ ఎమ్ డీ ఎస్ డెంటల్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లగుంట పోచ లింగం మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటగుళ్ళను సందర్శించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, కలెక్టర్





జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 28: భూపాలపల్లి జిల్లా పర్యటనకు విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు ఘనస్వాగతం పలికారు. కాగా, ప్రత్యేక పూజల అనంతరం వారికి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని గవర్నర్ తెలిపారు. కోటగుళ్ల అభివృద్ధికి తోడ్పడాలని కోరుకున్నారు. జిష్ణు దేవ్ వర్మ కోటగుళ్లను పర్యటించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, గవర్నర్ కి వినతి పత్రం అందజేశారు. కోటగుళ్ళు, పాండవుల గుట్ట, మైలారం సున్నపు గుహలు, పాండవుల గుట్ట, బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్ట, నైన్పాక, కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిదేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

# ఈనెల 31న, జరిగే భారీ బహిరంగ సభ సన్నాహక ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



రామగుండం ఆగస్టు 28, నిజం న్యూస్. ఈనెల 31న, తేదీన జరిగే సభ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి అధికారులు.బుధవారం రోజున ఉదయం ,ఈనెల 31వ తేదీన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాక భారీ బహిరంగ సభ ఏర్పాట్లను నగర మేయర్ బంగి అనిల్ కుమార్,ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ లు,ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్,పోలీస్ కమిషనరేట్ ఏ సి పి రమేష్ తో..కలిసి గాంధీ చౌరస్తా భారీ బహిరంగ సభ సన్నాహక ఏర్పాట్లను పరిశీలించారు.ఈ యొక్క కార్యక్రమం విజయవంతానికి సింగరేణి సంస్థ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో.. విస్తృత ఏర్పాట్లను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని,ఈ సందర్భంగా నాయకులు, అధికారులు,చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులుదీటి బాలరాజు,పాత పెల్లి ఎల్లయ్య, బాల రాజ్, కుమార్,తిప్పారావు, శ్రీనివాస్,పెద్దెల్లి ప్రకాష్,గట్ల రమేష్ ,ఉల్లంగుల రమేష్, సింగరేణి అధికారులు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# తిరోగమన దిశలో.. గోదావరిఖని పట్టణ అభివృద్ధి,ఎన్సీపీ పార్టీ గోలివాడ ప్రసన్న కుమార్




రామగుండం ఆగస్టు 28, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ.. రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలల కాలం అవుతుందని,ఎమ్మెల్యే గా గెలవక ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మొదలవక ముందు ఓపెన్ కాస్ట్ లు ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోఖోలు,నిరాహార దీక్షలు చేసారని,కానీ ఆ నాయకులే ఇప్పుడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో, కార్పోరేషన్ లో అధికారంలో ఉన్నారని, గోదావరిఖని చుట్టుప్రక్కల ఉన్న పట్టణాలు మంథని, పెద్దపల్లి,మంచిర్యాల అభివృద్ధి లో ముందుకు పోతుంటే,గోదావరిఖని మాత్రం అభివృద్ధిలో తిరోగమనం దిశలో పోతున్నదని అన్నారు. గోదావరిఖని పట్టణానికి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గుదిబండలా తయారు అయ్యిందని,ఒకప్పుడు 50 మీటర్ల ఎత్తులో ఉన్న ఓపెన్ కాస్ట్ 60 మీటర్లు,90 మీటర్లు,120 మీటర్ల ఎత్తు వరకు పెంచడం జరిగిందని,ఇప్పుడు150 ఎత్తు పెంచడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నారని,150 మీటర్ల ఎత్తు వలన గోదావరిఖని పట్టణానికి అడ్డు గోడ కట్టినట్టు అవుతుందని,దీని వలన గోదావరిఖని పట్టణ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని,ఓపెన్ కాస్ట్ వలన గాలిలో దుమ్ము ,దూళి చేరి ప్రజలు శ్వాసకోస సంబంధ వ్యాధులు,గుండె జబ్బులు,చర్మ వ్యాధులు వస్తున్నాయని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేదల బతుకుల మీద,కష్ట జీవుల కడుపుల మీద బుల్డోజర్లు తోలుతున్నాడని,కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకించిన సింగరేణి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గోదావరిఖని పట్టణాన్ని మింగేస్తున్న నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ లో వచ్చే మట్టిని మూసివేయబడ్డ ఓపెన్ కాస్ట్ లలో నింపాలని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ దిశగా ఆలోచన చేయాలని,5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మీద పోరాటం చేయాలని, ఓపెన్ కాస్ట్ ఎత్తు పెంచకుండా చర్యలు తీసుకొని,ఓపెన్ కాస్ట్ ఎత్తును 60మీటర్ల ఎత్తు వరకు తగ్గించాలని, అంపశయ్య మీద ఉన్న గోదావరిఖని పట్టణానికి అభివృద్ధి ఊపిరిలూదాలని అన్నారు.ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,యువ నాయకులు మొలుగూరి మహేష్, ముజాహిద్,కుమ్మరి నాగార్జున,అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, మహిళా నాయకురాల్లు మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ, మామిడిపల్లి రాజేశ్వరి,నూనె కనకలక్ష్మీ,బద్రి లక్ష్మీ, దండవేని రమాదేవి,గుంటి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం 8 ఇంక్లైన్ కాలనీ సింగరేణి హై స్కూల్ సెక్టర్ 3 పాఠశాలలో.. షీ టీం అవగాహన సదస్సు



రామగుండం ఆగస్టు 28, నిజం న్యూస్. రామగుండం అడ్మిన్ డిసిపి టి.రాజు ఆదేశాల మేరకు 8 ఇంక్లైన్ కాలనీ సింగరేణి హై స్కూల్ సెక్టర్3 పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా..షీ టీం ఇన్చార్జి ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ..మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా,సెల్: 6303923700 నంబర్ కు,ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసినా ప్రోగ్రాం మేనేజర్





జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 28: ఈరోజు భూపాలపల్లి హెడ్ కోటర్స్ లో ఉన్నటువంటి 108, 102,1962 మరియు నియోనేటల్ అంబులెన్సని వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ గారు మరియు భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ గారు పర్యవేక్షించడం జరిగింది అంబులెన్స్ యొక్క మెయింటెనెన్స్ మరియు వారు అందిస్తున్నటువంటి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా 108 వెహికల్ లో ఉన్నటువంటి మెడికల్ పరికరాలు, మెడిసిన్స్ మరియు ఫ్లైట్ ఆపరేషన్ పారామీటర్స్ గురించి డిస్కస్ చేసి ఇంకా తగు జాగ్రత్తలు గురించి డిస్కస్ చేయడం జరిగింది. అదేవిధంగా 102 టిప్స్ మరియు బెనిఫిషరిస్ కేసులు గురించి, నియొనేటల్ కేసెస్ గురించి 1962 వాహన రికార్డులను తనిఖీ చేసి అలాగే వాహనాల పనితీరు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకుని, వారికి తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్స్ మహేష్, సతీష్ అలాగే పైలెట్స్ శ్రీనివాస్, రియాజ్ రాజశేఖర్ మరియు ఓదేలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి అడిషనల్ ఎస్పీగా బోనాల కిషన్



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 28: జిల్లా అడిషనల్ ఎస్పీగా బోనాల కిషన్ బాధ్యతలు స్వీకరించారు. కాగా పోలీస్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. కిషన్ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విధులను నిర్వర్తిస్తానని తెలిపారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. యువతకు అన్ని విధాలా చేదోడువాదోడుగా ఉంటామని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



తొర్రూర్ ఆగస్టు 28(నిజం న్యూస్)సీజన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. బుధవారం గవర్నమెంట్ హాస్పిటల్ ను తనిఖీ చేశారు ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా రోజుకి ఎన్ని కేసులు నమోదు అవుతున్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డుల్లో తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విష జ్వరాలతో పాటు డెంగ్యూ వ్యాధికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయ అని మెడికల్ ఆఫీసర్ను అడిగే తెలుసుకున్నారు ప్రజలు వైరల్ ఫీవర్ ని డెంగ్యూగా భావించి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డెంగ్యూ వ్యాధిని ఎన్ఎస్ఓ పరీక్ష ద్వారా పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే చెబుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ మందులతో పాటు 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. పట్టణ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. అనంతరం ఆర్డీవో ను మర్యాదపూర్వకంగా కలిసి తొర్రూరుకు సంబంధించిన డంపింగ్ యార్డ్ కు పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వినోద్. హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్. తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీ నాలుగో వార్డు గుంతలు నిర్మాణం చేయాలి



తొర్రూర్ ఆగస్టు28(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నాలుగో వార్డు అంగడి బజారులో రోడ్డు గుంతలుగా ఏర్పడిన మున్సిపాలిటీ సిబ్బంది గానీ అధికారులు గానీ గత రెండు మూడు నెలల కానుండి బాటసారిలు వాహనాలు మోటార్ సైకిల్ వాహనదారులు పగలు రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఆ వార్డు ప్రజలు పలమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాని మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ రోడ్డును పరిశీలించి వెంటనే గొంతులను పోర్చవాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీసీ రోడ్డు కాంట్రాక్టర్లు నాణ్యతలేని సీసీలు పోసి డబ్బులు జమ చేసుకుంటున్న తప్ప నాసిరికం రోడ్లను మున్సిపాలిటీ కమిషనర్ చైర్మన్ పరిశీలించి వారిపై తగు చర్య తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.ణం చేయాలి

## జూనియర్ కాలేజీలలో ఖాళీగా వున్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి

### - ఎస్ఎఫ్ ఐ జిల్లా కో- కన్వీనర్ గుగూలోతు సూర్య ప్రకాష్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28,( నిజ%శీ% న్యూస్)రాష్ట్రంలో జూనియర్ కాలేజీలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కో- కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో సభ్యత్వం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వివిధ కోర్సులలో హెచ్ఈసి లో హిస్టరీ లెక్చరర్ల కొరత ఉందని , ప్రభుత్వ కళాశాలలో హిస్టరీ చదువుకునే విద్యార్థులు హిస్టరీ లెక్చరర్లు లేక అవస్థలు పడుతున్నారు. అని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐజిల్లాకన్వినింగ్కమిటీసభ్యులురాజేష్,మండలనాయకులుసంతోష్,రాకేష్,అఖిల్, వినయ్,నితిన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బిజెపి నాయకులు



గూడూరు ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెబుతాం) గూడూరు మండలం లోని బిజెపి కార్యకర్త మెరుగు సుదర్శన్ తల్లిగారు ఇటీవల మరణించగా వారి కుటుంబానికి బిజెపి మండల పార్టీ తరపున మండల పార్టీ అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్ యాదవ్ 2016 రూపాయలను ఆర్థిక సాయం జరిగింది మేరెడ్డి సురేందర్ పడాల నాగరాజు కోరే అనిల్ మెరుగు కట్టమలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి..

### - విద్యుత్ అమరవీరులకు నివాళు లర్పించిన వామపక్ష పార్టీల నాయకులు.

తొర్రూరు ఆగస్ట్ 28(నిజం న్యూస్)బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. తోరూర్ మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెూమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్యలు మాట్లాడుతూ,2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ బాలస్వామి ల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని వారు అన్నారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం. ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం




ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలోకి చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారు? ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ బ్యాంకు సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి గారు తీసుకున్నారా? అన్న విషయం తెలియజేయాలన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలగ్గి పేద, మధ్యతరగతి ప్రజలపై బారాలు వేస్తే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిపిఎం మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్, యాకూబ్ , ఉడుగుల వేణు, వెంకన్న, మల్లయ్య, సాంబయ్య, ఎల్లయ్య, ,తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో హామీల అమలుకై పోరాడుదాం

### - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి

తొర్రూర్ ఆగస్టు 28(నిజం న్యూస్)నాడు భారీగా పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని జరిగిన పోరాటంలో అమరులైన భషీర్ భాగ్ వీరుల త్యాగాల స్ఫూర్తితో నేటి పాలకుల హామీల అమలుకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు తొర్రూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బషీర్బాగ్ అమరవీరుల చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 24 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు చార్జీలకు భారాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మూడు నెలలు దశల వారి పోరాటాలు చేయటం జరిగిందన్నారు. ఆగస్టు 28న సుమారు 50 వేల మంది చలో హైదరాబాద్ నిర్వహిస్తా ఉంటే వారిపై జలఫిరంగులు, ఇరుపకంచెలు, గుర్రాలతో తొక్కించటం చివరికి కాల్పులు జరిపి అనేక మందిని తీవ్రంగా గాయపరిచి ముగ్గురిని చంపివేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన రాష్ట్రవ్యాప్త నిరసన ఉద్యమంతో ఆ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి గద్దెదించారని నేటి పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరోసారి ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు.ప్రపంచ బ్యాంకు ఆర్థిక సంస్కరణలను తారక మంత్రంలా జపించిన నాటి ముఖ్యమంత్రి బాటలో నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నడుస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు 420కి పైగా హామీలు ఇచ్చి వాటిని 90 రోజులలో కచ్చితంగా అమలు చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని విమర్శించారు. హామీల అమలకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బషీర్బాగ్ అమరులకు



నివాళులర్పిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగించి తమ పరిపాలన ఏ ప్రభుత్వాలు కుడా ఎక్కువ కాలం కొనసాగలేవని ఇది ప్రభుత్వాలు గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న దేశద్రోహరమైన విధానాలతో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య మతం, కులం,పౌరసత్వం, భాషా, సంస్కృతి ల పేరుతో చీలిక తీసుకొస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ విధానాలు కార్పొరేట్ శక్తులైన అంబానీ, అదాని లాంటి పెద్దలకు లబ్ధి చేకూర్చేటిగా కోట్లాదిమంది పేద,సామాన్య,మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆర్థికంగా కొంగదీసేదిగా ఉన్నాయని ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ బషీర్బాగ్ పోరాటంలో మరణించిన విష్ణువర్ధన్,బాలస్వామి,రామకృష్ణ లకు విప్లవ నివాళు లర్పిస్తున్నట్లు వీరన్న ప్రకటించారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు బాలు వెంకన్న, బలరాం అర్వపల్లి వెంకన్న చ%శీ%ద్రయ్య మల్లయ్య లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 28, (నిజం న్యూస్) సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి పంచాయతీ అధికారులు, వైద్యాధికారులతో సీజనల్ వ్యాధులపై, సీజనల్ పరిస్థితులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, అధికారులు నివేదికలను ఎప్పటికప్పుడు అందజేసి నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలో మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గున్యా,టైఫాయిడ్, ఫీవర్ కేసుల నమోదు వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చున్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి, నీరు నిల్వ ఉండకుండా చేయాలని ప్రజలకు అవగాహన పరచాలని సూచించారు. మలేరియా లార్వాలను డిస్కవర్ చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, హాస్టల్స్ విజిట్ చేయాలని, జ్వరం వస్తే, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించాలని, మందులు సరిపడా ఉంచుకోవాలని అన్నారు. ఎక్కువ నీటినిల్వలు ఉన్న ప్రాంతాలలో మలేరియా, వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య సిబ్బంది మురుగు కాల్వలను శుభ్రపర్చాలని, ప్లాస్టిక్ను నిరోధించాలని, వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడేగా పాటించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో, పాఠశాలల్లో శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకుకూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తీసుకునే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కువగా వ్యాధులు ప్రబలే ప్రాంతాలను గుర్తించి వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఆసుపత్రిలో, పిహెచ్సి లలో అవసరమైన మందులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని, అవసరమైన చోట వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేవిధంగా చూడాలని అన్నారు.ఈ సమీక్షలో జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రమీలా రావ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా విద్యాధికారి వి.రాజేశ్వర్, కస్తూరిభా బాలిక విద్యాలయాల స్పెషల్ అధికారి విజయ కుమారి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురై తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత కుటుంబానికి కేటీఆర్ అండ



చెన్న రావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 28(నిజం న్యూస్ ) గాయాల పాలైన అన్న, చెల్లికి ఆర్థిక సహాయంగా రూ.5 లక్షలు అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాధిత కుటుంబానికి అందజేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిగారు ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురై తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారుఅండగా నిలిచారు. జూలై 11వ తేదీన అర్ధరాత్రి మండలంలోని 16 చింతల తండా గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాస్, సుగుణ దంపతులను మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు (బన్ని) ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న ప్రేమోన్మాది హత్య చేశాడు. అలాగే దీపిక, మదన్ లాల్ అనే అక్క, తమ్ముడి పై దాడి చేయగా ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రేమోన్మాది దాడిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో విషయాన్ని తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబాన్ని అక్కున చేర్చుకొని అండగా నిలిచి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి అన్ని విధాల వైద్య సేవలు అందించారు. అనంతరం తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న అక్క, తమ్ముడు దీపిక, మదన్ లాల్ లను వెంట తీసుకొని హైదరాబాద్ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకు వెళ్లారు. జరిగిన సంఘటన గురించి వివరించారు. దీంతో ఆయన బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు అందజేస్తానని అలాగే ఇద్దరి చదువులకు భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, చెన్నారావుపేట మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, నల్లబెల్లి మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, 16 చింతల తండా గ్రామ మాజీ సర్పంచ్ బానోతు శారద గణేష్,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, మూడు రమేష్, బానోతు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులలో దొర్లిన తప్పులను సవరించాలి..

### -కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 28 నిజం న్యూస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన పేరుతో జనవరి నెలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చేపట్టిందని, ఈ దరఖాస్తులలో అనేక తప్పులు దొర్లినట్లు వెలుగులోకి వస్తున్నాయని వీటిని వెంటనే సవరించాలని కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ప్రజాపాలన దరఖాస్తుల లబ్ధిదారులతో కలిసి జిన్నా లచ్చయ్య మాట్లాడారు 6గ్యారంటీల పథకం అమల్లో భాగంగా ప్రజల నుండి వేలాది దరఖాస్తుల ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా దానిని ఆన్లైన్ చేసే సందర్భంలో డేటా ఆపరేటర్ల లేదా దరఖాస్తుదారులు ఫారం సక్రమంగా నింపకపోవడం వలన ఆన్లైన్లో నమోదు చేసిన వారికి కొన్ని తప్పులు దొర్లినట్లు తెలుస్తుందన్నారు. దాని ఫలితంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తింపకవటం లేదని లచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు రోజు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని, అయినా పరిష్కారం కావడం లేదని తెలిపారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ అది పేదవాడికి వర్తింపగాక చాలామంది లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీలు లబ్ధిదారులకు అందడం లేదని, గ్యాస్ ఏజెన్సీల చుట్టూ అట్లాగే మండల పరిషత్ కార్యాల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్న కొంతమందికి అసలు సబ్సిడీలే రావటం లేదని కాగితాలు పట్టుకొని కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే నాధుడు లేరని ఆరోపించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధితులకు ప్రత్యేక కౌంటర్ పెట్టిన, ఆ సమయంలో సర్వర్ పనిచేయకపోవడం, లేక సమందిత అధికారి అందుబాటులో లేకపోవడం తో సమస్యలు పరిష్కారం కావడం లేదని బాధితులు ద్వారా తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో ఉన్న లోపాలను పూర్తిస్థాయిలో సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే చాలామంది లబ్ధిదారులు మహాలక్ష్మి ,గృహజ్యోతి లాంటి పథకాలకు అర్హులు కాకుండా పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వాంకుడోత్ సాలి, వాంకుడోత్ చౌలి, వాంకుడోత్ శాంతి, బానోతు మగ్ని, లావుడ్యా పద్మ, తదితరులు ఉన్నారు.ను సవరించాలి..

## ఉధృతంగా పీఆర్టీయూ సభ్యత్వ నమోదు




గూడూరు ప్రతినిధి ఆగస్టు 28 (నిజం చెబుతాం) గూడూరు: గూడూరు మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ను మండల పరిధిలో నీ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి సంఘం సాధించిన విజయాలను,సమస్యలపై పోరాడి సాధించిన విజయాలను వివరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల పీఆర్టీయూ అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మయ్య,వెంకన్న లు మాట్లాడుతూ త్వరలోనే 317సమస్య, సీపీస్ రద్దు, పెండింగ్ డిఏ లాకు పరిష్కారం దిశగా రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ దృష్టి కు తీసుకెళ్లినట్లు ,రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించబోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో మనుగొండ రమేష్, నీలం రమేష్,రవిచంద్ర,కమలాకర్ రెడ్డి,గోపి, చంద్రమౌళి, పగడ య, దాసురు,మనోహర్, శ్రీధర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 28(నిజం న్యూస్ ) నేడు అనగా 29-08-2024 గురువారం రోజున నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమయం 9గంటలకు ప్రారంభిస్తారు కావున గ్రామ కమిటీ అధ్యక్షులు మండల కమిటీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరని భూక్య గోపాల్ నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారావుపేట మండల%శీ% కోరుచున్నారు

## పండ్ల బాలయ్య మృతికాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు28( నిజంన్యూస్ )ఉప్పల్ ఓల్డ్ భరత్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలయ్య మృతి పార్టీ కి తీరని లోటు అని ఉప్పల్ కార్పొరేటర్ లిరజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిలిసంతాపం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలుమరువలేనిదన్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు




చందుర్తి ఆగస్టు 28(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని గోపికల అల్లరి మధ్య శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు కొట్టారు. అనంతరం పిల్లల నృత్యాల, ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం వద్ద100 మంది అన్నార్తులకు అన్న దానం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ, ఆగస్టు28, (నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1221 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజన్న ఆలయం వద్ద100 మంది పేదలకు, భక్తులకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాడి సాయికృష్ణ రావు అస్మిత రావు దంపతులు, వరంగల్ వాస్తవ్యులు డాక్టర్ తాళ్లపల్లి సురేష్ కీర్తి దంపతులు, శాశ్వత అన్న దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు, మహేష్, పొలాస రాజేందర్, నంది సాయి కుమార్, ప్రతాప నటరాజు, నక్క వేణు, అక్కనపల్లి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు ఫుల్ విద్యార్థులు నిల్



మాద్గుల ఆగస్టు 28 (నిజం చెపుతాం): మాద్గుల మండలంలోని కొన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ఎక్కువ విద్యార్థులు తక్కువ ఉన్నట్టు మండలంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళితే నర్సంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నట్టు,అందుగులలో 10 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు,సంద్రల గడ్డ తండాలో ఒక విద్యార్థి ఒక ఉపాధ్యాయుడు,దొడ్ల పహాడ్ 12 మంది విద్యార్థులకు గాను నలుగురు ఉపాధ్యాయులు, కాష గూడెం లోని ఒక విద్యార్థికి ఒక ఉపాధ్యాయుడు,తోడేలు గుండు తండాలోని ఒక విద్యార్థికి ఒక ఉపాధ్యాయుడు ఈ విధంగా మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్టు విశ్వాసనీయ సమాచారం.ఏదేమైనాప్పటికీ ఈ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించే విధంగా ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తే వేల రూపాయలు ఆదా చేసుకునే వాళ్లమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాలను పర్యవేక్షించడానికి మండల విద్యాధికారి,వీరితో పాటు కాంప్లెక్స్ పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నప్పటికీ వారి పర్యవేక్షణ లేకపోవడం వల్లనే విద్యావ్యవస్థ మండలంలో భ్రష్టపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.ఈ విషయంపై మండల విద్యాధికారి,వీరితో పాటు కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఆ పాఠశాలలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

## కేంద్ర రాష్ట ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరాలి

### - జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యులు శ్రీమతి సయ్యద్ సహజాది



వనపర్తి బ్యూరో 29 ఆగస్టు (నిజం న్యూస్) : అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది సూచించారు. మంగళవారం కమిషన్ సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తో కలిసి 15 పాయింట్ ప్రోగ్రాం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 15 పాయింట్ ప్రోగ్రాం కింద వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై ఆరా తీశారు. మైనారిటీలకు సంబంధించిన ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, అందులో ప్రభుత్వ స్థలంలో ఉన్నవి ఎన్ని, ఎంతమంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు అనే వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారిని ప్రశ్నించారు. ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు 15, ఉన్నత పాఠశాలలు 3 ఉన్నాయని వాటిలో 652 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నట్లు డి.ఈ.ఒ సమాధానం ఇచ్చారు. మిగిలిన ప్రభుత్వ పాఠశాలల్లోను మైనార్టీ విద్యార్థులు గణనీయంగా విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా మరుగుదొడ్లు శుభ్రంగా ఉండవు కాబట్టి ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. తరచుగా పాఠశాలలు సందర్శించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.శాదిముబారక్, నైపుణ్య శిక్షణ, షాదిఖానాల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ ఆవాస్ యోజన, వక్ఫ్ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో షాదిఖానాలు మంజూరు అయ్యాయని వాటిలో కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు ఆర్డీఓ పద్మావతి వివరించారు. లక్ష రూపాయల సబ్సిడీ రుణాలు వంద మందికి ఇవ్వడం జరిగిందని, 280 కుట్టు మిషన్లు, 9809 మంది. మైనార్టీ విద్యార్థులకు రూ. 652 లక్షల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ఇచ్చినట్లు గణాంకాలు తెలిపారు. మసీదుల వద్ద కామన్ హాల్స్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆర్డీఓ వివరించారు. ఘనపూర్ మండలంలో 21 ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణకు గురి అయినట్లు అదేవిధంగా ఆత్మకూరులో వక్ఫ్ భూముల ఆక్రమణల పై మైనారిటీ పెద్దలు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిటీ సభ్యులు వెంటనే చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో త్రిబుల్ తలాక్ వంటి కేసులు నమోదు కాలేదని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు.అంతకు ముందు కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాదిని జిల్లా కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషించాలి

### - విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీపీ సుధీర్ బాబు ఐపిఎస్

### - కళాశాలలను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలి,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగెస్ట్ 28( నిజం న్యూస్)పోచారంలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల 2024-25 నూతన బ్యాచ్ ఓరియెంటెషన్ కార్యక్రమంలో సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని సూచించారు. విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం, ఈవ్ టీజింగ్, ధూమపానం వంటి దురలవాట్ల మీద పోరాటం చేసేలా ప్రేరణ కల్పించారు. రాచకొండ పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను సీపీ వివరించారు మరియు ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్‌లను స్నేహితులుగా భావించి వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని సీపీ విద్యార్థులకు సూచించారు. నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మల్కాజిగిరి, శ్రీ చక్రపాణి, పోచారం ఐటీసీ పి.యస్ ఇన్స్పెక్టర్ రాజు, కాలేజీ ప్రిన్సిపాల్ శివా రెడ్డి, సిఇఒ, హెచ్ఓడిలు, 3000 మంది విద్యార్థులు వారి తల్లితండ్రులు హాజరయ్యారు.

## దళిత జర్నలిస్టుల చైతన్య సభను జయప్రదం చేద్దాం

### - దళిత జర్నలిస్టుల చైతన్య సభను పోస్టర్ ను ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్.

### - దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్.



మహేశ్వరం, ఆగస్టు 28 నిజం, న్యూస్ ప్రతినిధి: దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం చైతన్య సభను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ చేతుల మీదుగా చైతన్య సభ పోస్టర్ ల ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులను తీసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 27న జరిగే దళిత జర్నలిస్టుల సభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, బందారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మీసాల ఎల్లేష్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, హైదరాబాద్ జిల్లా నాయకులు మూర్తి, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం డిపో మేనేజర్ గా లక్ష్మీ సుధా



మహేశ్వరం, ఆగస్టు 28 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం డిపో మేనేజర్ గా లక్ష్మీ సుధా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన డిపో మేనేజర్ ఎం. మోహన్ రెడ్డి పదవి విరమణ కావడంతో లక్ష్మీ సుధా డిపోలో మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె నారాయణపేట డిపో నుండి మహేశ్వరానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ సకాలంలో బస్సులు నడిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆమె వివరించారు. ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి ఆర్టీసీ సంస్థకు చేయూతనందించాలని ఆమె తెలిపారు. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ లక్ష్మీ సుధాను ఉద్యోగులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ శంకర్ నాయక్, అధ్యక్షుడు అత్తర్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, జితేందర్, ఉద్యోగులు కృష్ణ, శ్రీను, కిషోర్, ఆర్ పి నాయక్, ప్రభాకర్, లోకేష్, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



వేములవాడ, ఆగస్టు 28, (నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం అందజేశారు.

## రాజన్న అన్నదాన ట్రస్ట్ కు 5 లక్షల రూపాయిల విరాళం



వేములవాడ, ఆగస్టు 28, (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని హనుమకొండ జిల్లా నర్సక్క పల్లి వాస్తవ్యులు ఈగ రమేష్ బుధవారం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసుకునిన అనంతరం రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్ కు ఐదు లక్షల చెక్కును విరాళంగా ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డికి అందించారు. వీరి వెంట పర్యవేక్షకులు వెల్ది సంతోష్, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ గారి భీమేశ్వర్, ఎస్. కుమార్ లు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శిపై వేధింపులు సరికాదు



ఇల్లంతకుంట ఆగస్టు 28(నిజం చెపుతాం) రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కిష్టరావుపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి గిరిజన బిడ్డలు ఎదుగుతుంటే అనగదొక్కాలని చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. మచ్చ ప్రభాకర్ మాజీ వార్డ్ మెంబర్ మాట్లాడుతూ.... బలహీన వర్గాల ఉద్యోగులకు ఎన్ ఓ సి ఇవ్వడములో రిలీవ్ చేయడములో అలసత్వం ప్రదర్శిస్తూ మానసికముగా వేదిస్తూ డబ్బులు డిమాండ్ చేసిన అధికారులను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలి. మున్సిపల్ లో ఉద్యోగం జాయిన్ కావాలని ఎన్ఓసి ఇవ్వమని సంబంధిత అధికారుల దగ్గరికి వెళితే ఎన్వోసీ ఇవ్వకుండా ఉన్నతాధికారులకు పంపించామంటూ పదే పదే తిప్పించుకోవడం పట్ల మనస్తాపం చెంది గిరిజన బిడ్డ శ్రీనివాస్ నాయక్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినాడు.ఇటువంటి బిడ్డలు ఎంతో మందిని అధికారులు పనులు చేయకుండా తిప్పుకుంటున్నారు. గిరిజన బిడ్డలను ఉన్నతాధికారులు తక్కువ చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నారు

## ప్రజా పంపిణీ ప్రతిష్టాత్మకం: ఎం కె రాథోడ్



మహేశ్వరం, ఆగస్టు 28 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్టాత్మక మైనదని అధికారుల పర్యవేక్షణ ఎంత కీలకమో, డీలర్ షిప్ కూడా అంతే భాధ్యత తో కూడుకున్నదని పౌర సరఫరాల శాఖ సంయుక్త కమిషనర్ మనోహర్ కుమార్ రాథోడ్ స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయం లో డీలర్ ల సమావేశం లో ఆయన మాట్లాడారు. జిల్లా పౌర సరఫరా అధికారి గా ఇన్నాళ్లు అందించిన సేవ లో ప్రతి ఒక్కరి పాత్ర ను సహకారాన్ని మరవలేనని ఆయన తెలిపారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పని చేసినప్పుడే ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా అర్బన్ అధ్యక్షులు కొక్కొండ వైకుంఠం నాయకత్వం లో డీలర్లు జె సి గా పదోన్నతి పై వెళుతున్న ఎమ్. కే రాథోడ్ కు ఆత్మీయ ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సహాయ సరఫరా అధికారి గంప శ్రీనివాస్, ఎన్ఫోర్స్ మెంట్ డి .టి. మాచన రఘునందన్ లు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులకు రైతులంతా సహకరించాలి

### - మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి..



మాడ్గుల ఆగష్టు28 (నిజం చెపుతాం) : రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియలో భాగంగా రేషన్ కార్డు లేని రైతులు ఆయా బ్యాంకుల వారీగా గ్రామ పంచాయతీలలో రైతులంతా ఫోటో నిర్ధారణకు సహకరించి రైతు రుణమాఫీ పొందాలని మండల వ్యవసాయ అధికారి అరుణ కుమారి తెలిపారు.ఈనెల 28న మాడ్గుల,29న సుద్దపల్లి,30న నాగిళ్ళ,అప్పరెడ్డిపల్లి, 31న అర్కపల్లి, బ్రాహ్మణపల్లి.సెప్టెంబర్ 2న కొలకులపల్లి,అన్నబోయినపల్లి, దొడ్లపహాడ్,3న కలకొండ, అవురుపల్లి,4న ఇర్విన్, గిరికొత్తపల్లి,5న అందుగుల,మండల వ్యవసాయ సహాయ అధికారులకు ఋణమాఫీ కానీ రైతులంతా సహకారించి ప్రభుత్వం అందించే ఋణమాఫీని పొందాలని రైతులకు సూచించారు.

## సమాజ సేవకు మారుపేరు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్

**- తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గద గూటి ఎట్టయ్య ముదిరాజ్.**



మహేశ్వరం, ఆగస్టు 28 నిజం, న్యూస్ ప్రతినిధి:సమాజ సేవకు మారుపేరు గా డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నిలుస్తున్నారని అని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గదగూటి ఎటయ్య అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ 320 ఏ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల అమెరికా యూనివర్సిటీ నార్త్ టెక్సస్ విశ్వవిద్యాలయంలో గత 40 సంవత్సరాలుగా సమాజ సేవలకు గుర్తించి భారతదేశం నుండి హైదరాబాద్ చెందిన తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సేవలను గుర్తించారని ఆయన అన్నారు. ఆయన చేసిన సేవలను వెలకట్టలేనివని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాలుగా కందుకూరు మండలంలో డాక్టర్ రాజ్ నారాయణ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కందుకూరులో 28 సంవత్సరాలు ఎన్నో ఆరోగ్యాలకు సంబందించిన కార్యక్రమాలు నిర్వహించి ఎన్నో సన్మానాలు, అవార్డులు ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రులు, న్యాయమూర్తులు, కలెక్టర్ల ఆధ్వర్యంలో అవార్డులు పొందారని ఆయన గుర్తు చేశారు. నేటి విద్యార్థులు యువకులు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ ను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధి కొరకు ముందుకు సాగాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువజన ,విద్యార్థి సంక్షేమాభి వృద్ధి కొరకు తమ సంస్థలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయన చూపిన మార్గంలో పయనించాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య శ్రీధర్ రాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిసిసి, కోఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్, తాళ్ల నరేంద్ర, కరోల్ల కార్తీక్, రాజేష్, రవి శేఖర్, రాఘవేందర్, నరేందర్, మహేశ్వరం యువకులు తదితరులు పాల్గొన్నారు .

## అమరవీరుల పోరాటం చిరస్మరణీయం

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్.**



మహేశ్వరం, ఆగస్టు 28 నిజం, న్యూస్ ప్రతినిధిఅమరుల త్యాగాలు చిరస్మరణీయమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామిల వర్ధంతి కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటాలకు జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల రవికుమార్ తో కలిసి పూలమాలలు వేసి ఘ ణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తుంటే గత టిడిపి ప్రభుత్వం పోలీసులతో బాహ్య వాయువును ప్రయోగించి గుర్రాలతో తొక్కించి కాల్పులు జరపడంతో ముగ్గురు నేలకొరిగారని వారు గుర్తు చేశారు. వారి స్ఫూర్తితోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులందరినీ ఏకం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మహిళలపై రోజురోజుకు హత్యలు అత్యాచారాలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్లో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన వారిపై న్యాయం కావాలని నిరసన తెలియజేస్తున్న ఉద్యమకారులపై లాఠీ చార్జి చేయడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్, రాజు, కవిత, కిషన్, స్వప్న, శేఖర్, పెంటయ్య, నరసింహ, రాములు, ప్రవీణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ భద్రాద్రి మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ప్రక్కన "సేవ్ భద్రాద్రి అధ్వర్యంలో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.వారి సతీమణి ప్రవీణ పాల్గొన్నారుమాట్లాడుతూ సేవ్ భద్రాద్రి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ టీమ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ కు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారుఈ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు మరియు వరదల సమయంలో ముంపు ప్రాంత ప్రజలకు పునరావత కేంద్రాలుగా కమ్యూనిటీ హాల్ ఉపయోగపడుతుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల వారు పాల్గొన్నారు.ఎమ్మెల్యే వెంట మండల నాయకులు రత్నం రమాకాంత్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, మహ్మద్ జిందా, దొడ్డిపట్ల కోటేష్, మామిడి పుల్లారావు, గాడి విజయ్, మాచినేని భాను, తదితరులు.

# ప్రభుత్వ వైద్యశాలలో పేదవాడి దరిచేరని వైద్యం

**- సీజనల్ వ్యాధుల పట్ల అశ్రద్ధ వహిస్తున్న వైద్యాధికారిణి.**
**- ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది కొరత.**
**- అందుబాటులో లేని అన్ని రకాల మందులు**
**- ప్రతిరోజు వందల్లో రోగులు.**

బోనకల్ : ఆగస్టు 28, నిజం చెపుతా%శీ%:రాష్ట్రం లోని ప్రతి పౌరుడికి విద్య వైద్యం ఉచితంగా అందించినప్పుడు ఆ రాష్టం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో ప్రజలు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యశాలలో పేదవాడికి వైద్యం అందని ద్రాక్ష లాగా మిగిలిపోతుంది. చాలాసార్లు ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం అందక పలువురు మృత్యువాత పడిన సంఘటనలను చూస్తూనే ఉన్నాం. ప్రస్తుతం మండలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో వందల్లో రోగులు ప్రభుత్వ వైద్యశాలలకు క్యూ కడుతున్నారు. జ్వరన పడ్డ బాధితులకు ప్రభుత్వ వైద్యులు సరైన వైద్యం అందించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్యాధికారిణి స్రవంతి, హాస్పటల్ సిబ్బంది సరైన వైద్యం, రోగులతో మాట్లాడే తీరు సరిగా లేదని రోగులు వాపోతున్నారు. తాము నాలుగు ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నామని తమ దగ్గరకు వెళ్తే కనీసం బిపి చెకప్, జ్వర ఎంత ఉందని చెక్ చేయ లేకుండా ఏదో తూతూ మంత్రంగా రెండు రకాల మాత్రలు ఇచ్చి పంపిస్తున్నారని, అవి తగ్గకపోవడంతో వారు ప్రవేట్ హాస్పిటల్స్ కు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. గ్రామాల్లో ప్రాథమిక చికిత్స అందించే ఆర్ఎంపీ డాక్టర్లను వైద్యం చేయవద్దని ప్రభుత్వం షరతులు విధించిన నేపథ్యంలో చాలామంది రోగులకు ప్రభుత్వ వైద్యమే శరణంగా మారింది.




### కనీస సౌకర్యాలు కరువు : గండు సైదులు. రావినూతల మాజీ ఉప సర్పంచ్.


జ్వరంతో బాధపడుతున్న నేను రెండు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లానని అక్కడ సిబ్బంది కనీసం నాకు బీపీ చూడటం కానీ జ్వర పరిమాణం ఎంత ఉంది అని చూడటం కానీ చేయలేదని ప్రస్తుతం నడుస్తున్న సీజనల్ వ్యాధుల ప్రకారం డెంగ్యూ చికెన్ గున్యా లాంటి పరీక్షలు కూడా చేయకుండా రెండు రకాల టాబ్లెట్లు ఇచ్చి పంపించారని ఆ టాబ్లెట్ల వల్ల జ్వరం తగ్గకపోవడంతో ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళగా అక్కడ చేసిన పరీక్షల్లో చికెన్ గునియా ఉన్నట్టు తేలిందని, బోనకల్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులను అసలు పట్టించుకోవటం లేదని దీనిపై ఉన్నత అధికారులు దృష్టి పెట్టి ప్రతి ఒక్క రోగికి నాణ్యమైన వైద్యం అందించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రతి ఒక్కరికి వైద్యం అందుతుంది : డాక్టర్ స్రవంతి.

ఇదే విషయంపై ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతిని వివరణ కోరగా ప్రస్తుతం రోజుకు 100 నుంచి 150 మంది రోగులు వైద్యం నిమిత్తం హాస్పిటల్ కి వస్తున్నారని, ప్రస్తుతం హాస్పిటల్లో సరిపడా సిబ్బంది కూడా లేకపోవడంతో ఏదైనా పొరపాటు జరిగి ఉండొచ్చని దానిని సరిదిద్దుకొని అందరికీ వైద్యం అందిస్తామని తెలిపారు. ఇంకొకసారి ఇలాంటి పొరపాట్లు తలెత్తకుండా చూసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు

# ఆస్పత్రులు కావు "కాసు"పత్రులు...

**- సీజనల్ వ్యాధులు ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులకు కాసులపంట**
**- వ్యాధి నిర్ధారణ టెస్టులతో ఏజెన్సీ ప్రజల జేబులు గుళ్ళ**
**- అనధికార ల్యాబ్ లపై అధికారులు దృష్టి సారించాలి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మీకు సాధారణ జ్వరం వచ్చిందా ? ప్రైవేట్ హాస్పిటల్ కి వస్తే మీ జేబులో గుల్లే. పినపాక నియోజకవర్గం మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న నియోజకవర్గం అమాయక ప్రజలే ప్రైవేట్ ఆసుపత్రుల ధనార్జనకు మొదటి మెట్టు అని చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడడంతో సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి. పవిత్రమైన తెల్లకోటు ధరించి వైద్య వృత్తిని ఎంచుకున్న కొందరు డాక్టర్లు వైద్యాన్నివ్యాపారం చేస్తున్నారు. మణుగూరు పట్టణంలో కొన్నిప్రైవేటు ఆసుప త్రులకు అనుమతులు లేవని తెలు స్తోంది. నకిలీ పట్టాలు చేతబూని వచ్చి రాని వైద్యం చేస్తూ ప్రజల్నిదోచుకుంటు న్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి. దీంతో డాక్టర్ పట్టా అందు కున్న సీనియర్ డాక్టర్లు కూడా నోరు మెదపని పరిస్థితి నెలకొంది. ప్రతి మనిషి దేవుని తర్వాత వైద్యున్నే నమస్క రిస్తారు. కాని నేటి సమాజంలో వైద్యం వ్యాపారంగా మారి కొందరు ప్రైవేట్ వైద్యులు ప్రజలను దోచుకునే పనిలో పడ్డారు. ఆర్థిక ప్రయోజనాలే లక్షంగా పెట్టుకొని వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసారు. లక్షలు ఖర్చుపెట్టిచదువు కొని దానికి మరింత సంపాదించాలనే వర్షాల కారణంగా దోమలు వ్యాప్తి చెంది డెంగి, మలేరియా, చికెన్ గునియా లాంటి విషజ్వ రాలు ప్రజలకు సోకడంతో వీరి ఆగడా లకు అడ్డ అదుపులూకుండా పోతుంది. వ్యాధి నిర్ధారణ టెస్టుల పేరుతో వేల కొద్ది బిల్లులువసూలుచేసు న్నారు. ప్రైవేటు ల్యాబుల నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీలో ప్రైవేట్ ఆసుప్ర తులుపుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు న్నాయి. వైద్యం పేరిట కొందరు ప్రైవేటు డాక్టర్లు అమాయక గిరిజనుల ఆరోగ్య అవసరాలే లక్ష్యంగా తమకార్యకలాపా లను కొనసాగిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, కడుపునొప్పి, వాంతులు లాంటి చిన్న వ్యాదులకు కూడా రక్త పరీక్ష, మూత్ర పరీక్ష, వ్యాధి నిర్ధారణ టెస్టుల పేరుతో ప్రజలను నిలువుదోపిడి న్నారు. చివరకు టెనెన్స్ బిల్ ధరలు గల ప్రైవేట్ వైద్యులంతా కుంటే ఆర్ఎంపీలుగా పని చేసి చేస్తున్నారు. మణుగూరు పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలలను సంప్రదిస్తే సంపాదించిదంతాఖర్చు చేసుకునేపరి స్థితులు ఏర్పడుతున్నాయని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీలో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకు పెరి గిపోతుంది. ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్ర యిస్తున్న ప్రజలు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నా సరైన వైద్యం అందడంలేదని, దేవుడిపైభారం వేస్తు ఆసుపత్రులకు వస్తున్న రోగు తరబడి చికిత్సలు చేస్తూ ఏమి లేదని బెడ్ బిల్, మెయిం , అవసరానికి మించి అధిక మాత్రలను. రాస్తూ బిల్లులు దండుకుంటున్నారు. ఎంబీబీఎస్ డాక్టర్లుగా చలామని అవుతూ వచ్చిరాని వైద్యం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోప సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. ఈ విధంగా ప్రైవేట్ వైద్యుల వ్యాపారం పువ్వులు ఆరుకాయలుగా కొన సాగుతుంది. ఇదిలా ఉండగా కొందరు మెడికల్ షాప్ ల యాజమానులు హైద్రాబాద్, నల్గొండ, వరంగల్ నగరాల నుండి అనుభవం లేని డాక్టర్లను తీసుకువచ్చి నెలనెల జీతభ త్యాలను చెల్లిస్తూ,





shutterstock.com · 2274606621

వారిని శాసిస్తున్నట్లు తెలుస్తుంది. డాక్టర్లను సంప్రదిస్తున్న రోగులకు మెడికల్ షాపు యాజమానులు చెప్పే ఖరీదైన మందులనే చిన్న వ్యాదులకు కూడా టెస్టులు ప్రజల నుండి దబ్బులు దండుకునే విధంగా ముందుగానే లావాదేవీలు మాట్లాడుకొని ఈ తరహపు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. అనధికారి ల్యాబ్లపై అనధికార ప్రైవేట్ ఆస్పత్రులపై అధికారులు దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పివి కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పివి కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ పోలీసు ఎక్సైజ్ శాఖల సమన్వయం తో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని కోరుతూ మణుగూరు సామాజిక సేవకులు కర్నె బాబురావు బుధవారం నాడు ఏరియా యస్ ఓ టు జిఎం డి శ్యాంసుందర్.యస్ ఐ మేడ ప్రసాద్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పివి కాలనీ పరిధిలోనిమల్లారం కాలనీ ఎస్ టి పి ప్లాంట్ మురుగునీటి శుద్ధి కర్మాగారం ఫిల్టర్ బెడ్ వద్ద, కూనవరం వాటర్ ట్యాంక్ వద్ద, కూలగొట్టిన క్వార్టర్ల వద్ద,పైలట్ కాలనీ ఎంవీటిసి సమీపంలో మరుగు ఉన్న ప్రాంతాలలో పగలనక రేయనక గంజాయి,సిగరెట్లు మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిపోతోందనీ. ఈ ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా తయారయ్యాయనీ ప్రత్యేకించి యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారనీ అవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా యువకులు రోడ్డు ప్రమాదాల బారిన కూడా పడుతున్నారన్నారు.ఇటీవల చోటు చేసుకున్న పలు రోడ్డు ప్రమాద సంఘటనలే అందుకు నిదర్శనం అన్నారు.తల్లిదండ్రులను కూడా వీరు లెక్క చేయని పరిస్థితి.మద్యం మత్తులో కొంతమంది యువకులు మద్యం సీసాలను రోడ్లపైనే పగలగొట్టి తమ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారనీ.పోలీసులు పెట్రోలింగ్ కానీ ఇతరులు కానీ పట్టించుకోరు కనుక ఇతర ప్రాంతాల నుండి కూడా పి వి కాలనీకి వ్యసనపరులుతరలివస్తున్నారన్నారు. కొన్ని పాన్ షాపులలో చుట్టూ గ్రీన్ మ్యాట్ లు కట్టి కూర్చోవడానికి కుర్చీలు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసి ధూమపానాన్ని మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రచారంజరుగుతోందన్నారు.గంజాయి సేవించే వారే కాకుండా అమ్మే వారి సంఖ్య కూడా కాలనీలో రోజురోజుకీ పెరిగిపోతోందనీ. ఇక బెల్ట్ షాపుల సంగతి మీకు తెలిసిందే



కొంతమందికి బెల్టు షాపులు ఉపాధి కల్పనా కేంద్రాలుగా మారిపోయాయన్నారు. ఉదాహరణకు మల్లారం రైల్వే గేట్ నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు దారి పొడుగునా నేషనల్ హైవే రోడ్ల పక్కన హెూటళ్లలా కార్లు ద్విచక్రవాహనాలతోమందుబాబులతో ఎంత సందడో చెప్పనక్కర్లేదు, మద్యం మత్తులో ప్రమాదాలకు కూడా పాల్పడుతున్నారు.రేపటి పౌరులైన విద్యార్థులు యువకులు వీటికి ఆకర్షితులవుతున్నారు.విష సంస్కృతికి బలైపోతున్నారాన్నారు. అసాంఘిక కార్యకలాపాలు మరియు దొంగతనాలు అరికట్టడానికి కాలనీలో మరియు ప్రధాన కూడళ్లలో అంబేద్కర్ పార్క్ వద్ద ఎస్ టి పి ప్లాంట్ వద్ద బొంబాయి కాలనీ సెంటర్ లో తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని మఫ్టీలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అసాంఘిక కార్యకలాపాలపై ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా మణుగూరు పోలీసు ఎక్సైజ్ శాఖల సమన్వయంతో సింగరేణి ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపట్టాలన ఆయన కోరారు.

## దేవస్థానంలో సిబ్బంది విధుల్లో మార్పు

భద్రాచలం ఆగస్టు 28 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం దేవస్థానంలోని ప్రసాదాల కౌంటర్ విభాగంలో పని చేసే పలువురు సిబ్బంది విధుల్లో మార్పు చేస్తూ దేవస్థానం ఈవో రమాదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాన ఆలయం టికెట్ కౌంటర్లో పని చేస్తున్న రికార్డు అసిస్టెంట్ చంటికుమార్ ను ప్రసాదాల కౌంటరు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రసాదాల కౌంటర్లో పని చేసే సతీష్ కు అదే విభాగంలో రిలీవర్ గా బాధ్యతలు అప్పగించారు.



## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి



**- దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య**

భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్త ప్రభుత్వ ఏర్పడి 9నెలలు పూర్తవుతున్న చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ఎందుకు అమలుకు నోచుకోవడం లేదని, అంబేద్కర్ అభయ హస్తం కోసం విధివిధానాలు తక్షణమే రూపొందించాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్.చేశారుస్థానిక అంబేద్కర్ సెంటర్లో బుధవారం జరిగిన సమావేశంలో ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు దళిత, గిరిజనులకోసం చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ కు ఏడాది కావస్తుందని, ప్రభుత్వం ఏర్పడి 9నెలలు గడిచిందన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించారు కానీఆ పథకం అమలుకు మార్గదర్శకాలురూపొందించాలన్నారు.దళితుల,గిరిజనుల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు.గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది, ప్రస్తుత ప్రభుత్వమైన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నాము.ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు ఎస్సీ అభివృద్ధి శాఖకి మంత్రిని నియమించకపోవడం దారుణం అన్నారు. తక్షణమే ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రిని నియమించాలన్నారు.ఎస్సీ, ఎస్టీ కేసులలో బాధితులకు నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. తక్షణమే ఎస్సీ,ఎస్టీ కేసులలోని పెండింగ్ నష్టపరిహారాలు చెల్లించాలన్నారు.ఈ సమావేశంలో దగ్గర రాంబాబు, కొలిక పోగు ధర్మ, ఎం మహేష్ బాబు, దళిత విద్యార్థి సంఘం నాయకులు ఎం జీవ, ఎం రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులో రుణం ఉన్న ప్రతి రైతుకి మాఫీ చేయాలి

**- రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి..**
**- తహసిల్దార్ కార్యాలయం ముందు ఏ ఐ కె ఎం ఎస్ ధర్నా**




టేకులపల్లి ఆగష్టు 28 (నిజం చెబుతాం న్యూస్):కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం రోజు టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి గూగుల్ రామచందర్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాదు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీలలో రైతు రుణమాఫీ ఒకటిని బ్యాంకులో రుణం ఉన్న ప్రతి రైతు రుణం మాఫీ చేయాలని. ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా కొర్రీలు పెట్టకుండా తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం సాసివేత ధోరణి విరమించి కాలయాపన విరమించి చిత్తశుద్ధితో రుణం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు .బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా రైతులు తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .తక్షణమే ప్రభుత్వం స్పందించి బ్యాంకులో వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల పై గా ఉన్న రుణాన్ని కూడా రెండు లక్షలు మాఫీ చేయాలని ఆ తర్వాత రైతు మిగతా పైసలు కట్టుకుంటారని అన్నారు .ముందుగా పై చిలుకు పైసలు ఇప్పుడున్న కరువుకాలంలో రైతు తట్టుకోలేర ని రెండు లక్షలు మాఫీ చేస్తే పైన ఉన్న పైసలను రైతు చెల్లించుకుంటాడని సూచించారు.సకాలంలో రైతు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తే రాబోయే కాలంలో ఏఐకేఎంఎస్ చలో హైదరాబాద్ కార్యక్రమము చేపట్టనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఏ కె ఎమ్ ఎస్ నాయకులు కల్తీ స్వామి,పెనక లక్ష్మి,ఈసాల నారాయణ, పూనం లక్ష్మి, పూసం రుక్కమ్మ,సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి



టేకులపల్లి ఆగష్టు 28 (నిజం చెబుతాం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐ. ఎఫ్ .టి. యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 న ఖమ్మంలో ఉమ్మడి నల్లగొండ ఉమ్మడి వరంగల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయాలని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మూడు బిచ్చు. ప్రగతిశీల తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిరికొండ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల సెంటర్లో జరిగిన గ్రామపంచాయతీ మండల ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను మూడు నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ స్కీం కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్.టీ.యు జాతీయ కమిటీ ఇచ్చిన ప్రచార ఆందోళన పిలుపులో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు .ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్ కు నెలకు 12000 జీవనకృతి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డిప్రసాద్,నాను,ఉదయ్,నరసయ్య,సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి



**- తహసిల్దార్ కు వినతి పత్రం**

చర్ల ఆగస్టు 28( నిజం న్యూస్) హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వలస ఆదివాసి గిరిజనులకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఎర్రంపాడు గ్రామస్తులు తహసిల్దార్. ఎం శ్రీనివాస్ కు బుధవారం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల నకలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంటర్ నుండి డిగ్రీ వరకు చదువుకొని ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో మా బతుకులు కూలీగా మారుతున్నాయని. ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పాలకులు. ప్రభుత్వం. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని. అనంతరం మమ్ములను పట్టించుకునే నాధుడే లేడని. ఆరోపించారు ఇప్పటికైనా హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు వినతి పత్రం ఇచ్చిన వారిలో మడకం చందు కట్టం గంగయ్య. పద్దం జోగయ్య. కోడం ఉంగయ్య మడకం రాజు. మడివి భరత్. దిర్ధ రఘు. పాల్గొన్నారు

# రుణమాఫీ కొరకు కుటుంబ సభ్యుల నిర్ధారణ





టేకులపల్లి ఆగష్టు 28 (నిజం చెబుతాం న్యూస్): రుణమాఫి లో కుటుంబ సభ్యుల నిర్దరణ కార్యక్రమం లో భాగంగా బొమ్మనపల్లి గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబూరావు పాల్గొని కుటుంబ సభ్యుల వివరాలు స్వయంగా యాప్ లో అప్లోడ్ చేయడం జరిగినది, అనంతరం దోర్నాల కృష్ణ వరి పొలం లో అజోల్లా జీవన ఎరువు ను వెద జల్లడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఇల్లందు ఏ డి ఏ జి . లాల్ చందు ఎంఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ భాగ్య శ్రీ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సివిక్స్ అధ్యాపకున్ని నియమించాలి

**- మధ్యాహ్న భోజనం హామీ అమలు చేయాలి.- పి డి ఎస్ యు**




భద్రాచలం ఆగస్టు 28 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ సబ్జెక్టుఅధ్యాపకునినియమించాలనకాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల కు ఇచ్చిన మధ్యాహ్న భోజనం హామీని అమలు చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పి డి ఎస్ యు భద్రాద్రి జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు జిల్లాలోని పలు జూనియర్ కళాశాలలో హిస్టరీ, సివిక్స్ సబ్జెక్టు కలిపి ఒకరే అధ్యాపకుని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నియమిస్తు వస్తుంది. హిస్టరీ సబ్జెక్ట్ బోధించే అధ్యాపకుడే సివిక్స్ సబ్జెక్టు ని బోధించడం జరుగుతుంది. ఒక అధ్యాపకుడే రెండు సబ్జెక్టులు బోధించడం వలన అధ్యాపకులకు భారంగా, విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని తక్షణమే సివిక్స్ సబ్జెక్టు కు అధ్యాపకుని నియమించాలని ఈ సమస్య పై గతంలో ఇంటర్ బోర్డు అధికారులకు, మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి విన్నవించడం జరిగిందని పరిష్కారం మాత్రం చూపలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని దీని ద్వారా ఉపాధి అవకాశం పెరిగే అవకాశం కూడా ఉందని, అదే విధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోని తక్షణమే అమలు వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు అనిత రమ్య సంగీత. పీ రవి నవీన్, కే నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలి

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన సిపిఐఎం బృందం**



భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు.బుధవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బండి నర్సిరెడ్డి సౌజన్యంతో పట్టణంలోని రాజుపేట కాలనీకి చెందిన అందూరి నిర్మల కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని సిపిఐఎం బృందం అందించారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలకు నిధులు పెంచాలని అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద రోగులకు వైద్య నిమిత్తమైన ఖర్చులలో కనీసం 90 శాతం రిలీఫ్ ఫండ్ గా అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలులో జాప్యం వీడి సత్వరమే బాధితులకు అందేలాగా అధికారులు కూడా కృషి చేయాలని కోరారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అందూరి నిర్మలాకి ఆపరేషన్ కి అయ్యే ఖర్చులకోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అయిన నర్సిరెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారని ఈ సందర్భంగా నర్సిరెడ్డికి సిపిఐఎం బృందం అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి సభ్యులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్టీపర్పస్ కమిటీ హాల్ శంకుస్థాపన

**- శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ప్రవీణ దంపతులు**



భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం వరద బాధితుల సహాయార్థం సేవ్ భద్రాద్రి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించే తలపెట్టిన మల్టీపర్పస్ కమిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం 8:15 నిమిషాలకి సంప్రదాయ బద్ధంగా వైభవంగా జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు సతి సమేతంగా హాజరు కాగా సేవ భద్రత సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం వరద బాధితులకు అదే విధంగా సుదీర్ఘ ప్రాంతాల నుండి భద్రాచలం వచ్చే యాత్రికులకు వసతిని కల్పించే విధంగా మల్టీపర్పస్ కమిటీ హాల్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. కమిటీ ఆ నిర్మాణానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని అందరి సహాయ సహకారాలతో కమ్యూనిటీ హాల్ అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. దేవాదాయ శాఖ వారు అభయాంజనేయ స్వామి గుడి పక్కనే స్థలం కేటాయించటం శుభపరిణామం అని పాకల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్ గాదే మాధవరెడ్డి భీమవరపు వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తమ్మల్ల వెంకటేశ్వర్లు రత్నం రమాకాంత్ రజనీకాంత్ నవాబ్ మల్లెల లోకేష్ పంజా సునీల్కర్ సిపిఎం నాయకులు ఏ జె రమేష్ నర్సారెడ్డి గడ్డం స్వామి బిజెపి నాయకులు కుంజా ధర్మారావు పట్టణ ప్రముఖ వైద్యులు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీమతి సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్



**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

భద్రాచలం ఆగస్టు 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మంలో టీఎన్జీవో భవన్ లో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భారత కోకిల స్వాతంత్ర్య సమరయోధురాలు సంఘసంస్కర్త సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళా సోదరీమణులందరికీ ప్రధానం చేయాలని నిర్ణయించడం జరిగింది సెప్టెంబర్ 27వ తారీఖున ఘనంగా నిర్వహించాలని సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్ ను సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులందరికీ ప్రధానం చేయాలని నిర్ణయించడం జరిగింది.. 815 కుటుంబాలకు సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేశాము. విద్యాపరంగా, వైద్యపరంగా, ఆరోగ్యపరంగా, ఉపాధి కల్పనా పరంగా సఖీ జాతీయ మహిళా మండలి భవిష్యత్తులో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది.. సెప్టెంబర్ 27వ తేదీన అన్ని ప్రాంతాల నుండి, అన్ని రాష్ట్రాల నుండి, అన్ని జిల్లాల నుండి సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు అందరూ ఖమ్మం చేరుకుంటారని ఈరోజు ఖమ్మం లో జరిగిన మీటింగ్లో నిర్ణయించడం జరిగినదిసెప్టెంబర్ 27వ తేదీన ఖమ్మం టీఎన్జీవో భవన్లో అగ్ని ప్రమాదానికి గురైన బాధితుల కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుంది. వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ రాయల సంధ్య, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనికా గౌరీ, సెక్రటరీ చావా శాంతి, నేషనల్ కమిటీ మెంబర్స్ మహేశ్వర పుమాధవి, రణబోతూమా, చెరుకునీడి నాగమణి, గంగుల శ్రీదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఊటుకూరు సింధు, నేషనల్ అడ్వైజర్ మాలోజు ప్రేమ కుమారి, కల్వకుంట్ల శాంతి, సిరిపాలి నాగమణి, యలమ కంటి అనసూర్య, శ్రీలక్ష్మి, గంగుల లావణ్య తదితరులు పాల్గొన్నారు

# పశు వైద్యశాలను ముట్టడించిన గొర్రెల కాపరులు

**- ఏడాది కాలం నుండి గొర్రెలకు మందులు అందించడం లేదని ఆగ్రహం**



దమ్మపేట ఆగస్ట్ 28(నిజం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపరులు దమ్మపేట మండల పశు వైద్యశాలను బుధవారం ముట్టడించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులపై వినతి పత్రాన్ని పశువైద్య సిబ్బందికి అందించారు.ఈ సందర్భంగా గొర్రెల కాపరులు మాట్లాడుతూ పశువైద్య శాఖ నుండి ఏడాదికాలంగా గొర్రెలకు నట్టల నివారణ మందులు,లివర్ మందులు,గాయాలు సంబంధించిన మందులు,వ్యాక్సినేషన్లు ఏవి కూడా పశు వైద్యులు గొర్రెల కాపరులకు అందించడం లేదని ఆసుపత్రికి వస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని వాపోయారు.వెంటనే గొర్రెలకు మందులు అందించాలని,లేకపోతే త్వరలో మరొకసారి పశువైద్యశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు తెల్లమేకల సత్తిబాబు,పదిలం వెంకటేశ్వరావు, పాకనాటి శ్రీను,తాళ్ల సాయి,ఓరుగంటి అప్పారావు,గాయం విష్ణు చక్రవర్తి,తాళ్ళ ప్రభు,చక్రాల శ్రీను,జంగిలి వెంకన్న బాబు, బత్తుల రాము,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న డీసీఎం వాహనం వ్యక్తి మృతి



దమ్మపేట ఆగస్ట్ 28(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నల్లజర్ల కు చెందిన డీసీఎం వాహనం కూల్ డ్రింక్ లోడుతో పాల్వంచ వెళ్తుండగా దమ్మపేట కు చెందిన శేషగిరి నాగేశ్వరరావు (63) బండిపై కూరగాయలు అమ్మే వ్యక్తిని అప్పారావుపేట వెళ్లే రోడ్డువద్ద ఢీ కొనడంతో తీవ్రగాయలై అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది చనిపోయిన వ్యక్తిని అబులెన్స్ ద్వారా పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాయంను మర్యాద పూర్వకంగా కలిసిన సి హెచ్ సి సూపర్డెంట్

భద్రాచలం ఆగస్టు 28 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ ముక్కెంకటేశ్వర్ రావు బుధవారం మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కొన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారం రోజుల క్రితం సూపర్డెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నుండి అందించే వైద్య సేవలు తప్పకుండా అందిస్తామని, సీజన సమయంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడానికి ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. అవసరమైన మేరకు వైద్యం అందించి ప్రజలకు అండగా నిలబడతామని అన్నారు. ఆయన వెంట హాస్పటల్ సిబ్బంది, భాస్కర్ తదితరులు ఉన్నారు.

